ANN తెలుగు
Follow: @ANNTELUGU
30-07-2025
# మహా పత్రిక
బుధవారం, హైదరాబాద్ సంపుటి- 22 సంచిక- 236 పేజీలు-08 వెల-రూ.6
PUBLISHED FROM HYDERABAD | TIRUPATI REGISTERED NUMBER: APTEL/2003/09316 WWW.EPAPER.MAHAADAILY.COM




**టాప్ న్యూస్**

## పక్కా లోకల్ కే టికెట్

- జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ జెండా ఎగురవేస్తాం
- అభ్యర్థులపై సర్వే.. ఎవరు మెరుగ్గా ఉంటే వారికి చాన్స్
- మంత్రి పొన్నం ప్రభాకర్



03

## బీజేపీ నా ఇల్లు


- హైకమాండ్ ఆదేశిస్తే మళ్ళొస్తా...
- గోషామహల్ కు ఉప ఎన్నిక రాదు
- బిజెపి చీఫ్ వెనుకా కుట్రలు
- ఎమ్మెల్యే రాజాసింగ్



02

## బీసీ బిల్లు కోసం నిరాహార దీక్ష

- ఆగస్టు 4, 5, 6 తేదీల్లో 72 గంటల దీక్ష చేస్తా
- బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ప్రకటన
- ఢిల్లీలో ధర్నా చేద్దామంటున్నారు.. ఏమైనా సత్రం భోజనమా?
- బీహార్ అసెంబ్లీ ఎన్నికల వేళ కాంగ్రెస్ హైడ్రామా అంటూ వ్యాఖ్య



03

SRI GOLD
TRUSTED GOLD BUYERS

**బంగారం ధరలు**


| | |
|---|---|
| 24 క్యారెట్ | 99,820 |
| 22 క్యారెట్ | 91,500 |
| సిల్వర్ (కేజీ) | 1,16,000 |

# యుద్ధం ఆపాలని పాక్ అడుక్కుంది

## ప్రపంచంలోని ఏ నేతా ఆపమని చెప్పలేదు

### జాతీయ భద్రతపై పరిహాసమా?

- ఆపరేషన్ సింధూర్ కు ప్రపంచం మద్దతు దొరికింది
- కానీ కాంగ్రెస్ మద్దతు దొరకలేదు
- ఆపరేషన్ సిందూర్ తర్వాత మాస్టర్ మైండ్స్‌కు నిద్ర దూరమైంది
- లోక్‌సభలో ప్రధానమంత్రి మోదీ సంచలన వ్యాఖ్యలు



“ భారత్ దాడులకు పాకిస్థాన్ తట్టుకోలేక కాళ్ల బేరానికి వచ్చిందని తమపై దాడి చేయకండి .. తీవ్రంగా నష్టపోయాం.. ఇక తట్టుకునే శక్తి తమకు లేదని అడుక్కుందని ప్రధాని నరేంద్రమోదీ అన్నారు. యుద్ధం ఆపండి అని పాకిస్థాన్ డీజీఎమ్ఓ కి ఫోన్ చేసి ప్రాధేయపడిందని, ప్రపంచంలోని ఏ నేత కూడా ఆపరేషన్ సింధూర్ ఆపమని కోరలేదని అన్నారు. ఆపరేషన్ సిందూర్, పహల్గాం ఉగ్రదాడిపై లోక్‌సభలో చర్చ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రసంగించారు.

- మహా, ఢిల్లీ

02



## 30 నిమిషాల్లోనే పాక్‌కు లొంగిపోయారు

### మన సైనికుల చేతులు కట్టివేశారు

- పాక్‌తో పోరాడే ఆలోచనలేదని చెప్పారు
- ప్రధానమంత్రి పబ్లిసిటీకి సైన్యాన్ని వాడుకుంటున్నారు
- లోక్ సభలో ప్రతిపక్ష నేత రాహుల్ ఫైర్

02



## పహల్గాం ఉగ్ర దాడి బాధ్యత ఎవరిది?

### హోంమంత్రి రాజీనామా చేశారా?

ప్రియాంక గాంధీ ఫైర్

**మహా:** పహల్గాం ఉగ్రదాడి బాధ్యత ఎవరిదని కాంగ్రెస్ అగ్రనేత, ఎంపీ ప్రియాంక గాంధీ ప్రశ్నించారు. జమ్ము కశ్మీర్‌లో సాధారణ పరిస్థితులు నెలకొంటే పహల్గాం ఉగ్రదాడి ఎలా జరిగిందని అడిగారు. 'ఆపరేషన్ సిందూర్'పై చర్చ సందర్భంగా లోక్‌సభలో మాట్లాడిన ఆమె కేంద్రానికి పలు ప్రశ్నలు సంధించారు.

మిగతా 2లో

## సిటీ పర్యావరణహితంగా మారాలి

### పాతబస్తీ మెట్రో పరుగులు పెట్టాలి


కొత్వాల్‌గూడ జంక్షన్‌లో ఇండియా గేట్ లాంటి ల్యాండ్ మార్క్

హైదరాబాద్ ప్రగతిపై సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష

**హైదరాబాద్, మహా:**

హైదరాబాద్‌ను కాలుష్య రహిత నగరంగా మార్చే లక్ష్యంగా రానున్న పాతికేళ్ల అవసరాలను దృష్టిలో పెట్టుకొని ప్రణాళికలు తయారు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. నగరంలో అండర్‌గ్రౌండ్ డ్రైనేజి, కేబుల్ వ్యవస్థపై దృష్టి పెట్టాలన్నారు. ఓఆర్ఆర్ వరకు వారసత్వ కట్టాలను పరిరక్షించి పర్యాటక ప్రాంతాలుగా తీర్చిదిద్దాలని ఆయన సూచించారు. పాతబస్తీ మెట్రో పనులు వేగవంతం చేయాలని చెప్పారు. హైదరాబాద్‌కు ఐకానిక్‌గా మూసీ నదిని అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు. హిమాయత్‌నగర్ నుంచి గాంధీ సరోవర్ వరకు మూసీ రివర్ ఫ్రంట్ పనులు వేగవంతం చేయాలన్నారు. కోర్ సిటీలోని కాలుష్యకారక పరిశ్రమలను ఓఆర్ఆర్ బయటకు తరలించాలని ఆదేశించారు.

మిగతా 3లో



**స్టాక్ మార్కెట్**

| | |
|---|---|
| సెన్సెక్స్ | 81,337.95 |
| నిఫ్టీ | 24,821.10 |

**ఈరోజు చికెన్ ధరలు**

1 కేజీ రిటైల్ ధర

| చికెన్ | స్కిన్ లెస్ | బోన్ లెస్ |
|---|---|---|
| 180 | 220 | 230 |

హోల్ సేల్ ధర

| చికెన్ | స్కిన్ లెస్ | బోన్ లెస్ |
|---|---|---|
| 160 | 200 | 210 |

**ఈరోజు గుడ్డు ధరలు**

ఎన్ఈసీసీ గుడ్డు ధర

| 1 పీస్ | ట్రే |
|---|---|
| 4 | 120 |

హోల్ సేల్ గుడ్డు ధర

| 1 పీస్ | ట్రే |
|---|---|
| 4 | 120 |

రిటైల్ గుడ్డు ధర

| 1 పీస్ | ట్రే |
|---|---|
| 4.24 | 129.6 |

# మీనాక్షి సమీక్ష

- ఉమ్మడి జిల్లాలపై.. జిల్లా టు జిల్లా రివ్యూ
- ఇక డీసీసీలు, నామినేటెడ్ పదవులు ఫటాఫట్
- నేడో, రేపో సీఎంతో భేటీ.. ఇక ఉత్తర్వులే

హైదరాబాద్, మహా : ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, టీపీసీసీ అధ్యక్షులు మహేష్.కుమార్ గౌడ్ ఎమ్మెల్సీలతో రాష్ట్రంలోని కాంగ్రెస్ నాయకులతో మంగళవారం కీలకమైన సమావేశాలు జరిగాయి. ఉదయం 10 గంటల నుంచి రాత్రి 7 గంటల వరకు 10 ఉమ్మడి జిల్లాల పార్టీ ఇంచార్జ్‌లు, పార్లమెంట్ ఇంచార్జ్ ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, డీసీసీ అధ్యక్షులతో జిల్లాల వారీగా సమావేశాలు నిర్వహించగా, ప్రధానంగా డీసీసీ అధ్యక్షులు, మండల కమిటీలు

మిగతా 2లో



## ప్రభుత్వంపై పోరుకు సిద్ధం



02


- రైతు సమస్యలపై రాజీలేని పోరాటం చేద్దాం
- మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సంచలన వ్యాఖ్యలు
- బాబు, మోదీ ప్రయోజనాలే రేవంత్ రెడ్డి కాపాడుతుండు
- కాంగ్రెస్, బీజేపీ పరస్పర విమర్శలతో కాలయాపన చేస్తున్నరు
- పార్టీ శ్రేణులను క్షేత్రస్థాయి పోరాటాల్లో కార్యోన్ముఖుల్ని చేయాలి
- ఎట్టి పరిస్థితుల్లోనైనా బనకచర్ల ప్రాజెక్టును నిలువరించాల్సిందే
- బీఆర్ఎస్ శ్రేణులకు గులాబీ దళపతి కేసీఆర్ పిలుపు



## తుమ్మల రాజీనామాకు సిద్ధమా?

- యూరియాపై నాది అబద్ధమైతే నేను రెడీ
- సీఎం రేవంత్‌ను పని చేయనివ్వడం లేదు
- ఖమ్మం, నల్గొండ బ్యాచ్ తో ఇక్కట్లు
- రాబోయే రోజుల్లో ఖమ్మం జిల్లా బీజేపీ అడ్డా
- బీసీల పేర్లతో ముస్లింలకు రిజర్వేషన్లు ఇవ్వడం న్యాయమా?
- బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామ చందర్ రావు సంచలన వ్యాఖ్యలు

02



# యుద్ధం ఆపాలని పాక్ అడుక్కుంది

## ప్రపంచంలోని ఏ నేతా ఆపమని చెప్పలేదు


### జాతీయ భద్రతపై పరిహాసమా?

ఆపరేషన్ సింధూర్ కు ప్రపంచం మద్దతు దొరికింది

కానీ కాంగ్రెస్ మద్దతు దొరకలేదు

ఆపరేషన్ సిందూర్ తర్వాత మాస్టర్ మైండ్స్‌కు నిద్ర దూరమైంది

లోక్‌సభలో ప్రధానమంత్రి మోదీ సంచలన వ్యాఖ్యలు



**సిందూర్ శపథాన్ని నెరవేర్చాం**

**ఆపరేషన్ సిందూర్‌తో ఉగ్రవాదులను మట్టిలో కలిపేశామని, ఈ విజయానికి సంకేతంగా పార్లమెంటులో భారత్ విజయోత్సవాలు చేసుకుంటోందని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. 140 కోట్ల మంది భారతీయులు తనపై నమ్మకం ఉంచారని, సిందూర్ శపథాన్ని నెరవేర్చామని చెప్పారు. ఆపరేషన్ సిందూర్ ఆపాలని ప్రపంచంలో ఏ నేతా తనకు చెప్పలేదని మోదీ స్పష్టం చేశారు.**

**ఢిల్లీ, మహా**

భారత్ దాడులకు పాకిస్థాన్ తట్టుకోలేక కాళ్ల బేరానికి వచ్చిందని తమపై దాడి చేయకండి .. తీవ్రంగా నష్టపోయాం.. ఇక తట్టుకునే శక్తి తమకు లేదని అడుక్కుందని ప్రధాని నరేంద్రమోదీ అన్నారు. యుద్ధం ఆపండి అని పాకిస్థాన్ డీజీఎమ్ఓ కి ఫోన్ చేసి ప్రాధేయపడిందని, ప్రపంచంలోని ఏ నేత కూడా ఆపరేషన్ సింధూర్ ఆపమని కోరలేదని అన్నారు. ఆపరేషన్ సిందూర్, పహల్గాం ఉగ్రదాడిపై లోక్‌సభలో చర్చ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రసంగించారు. దేశ భద్రతపై రాజకీయాలు తగదని, స్వప్రయోజనాల కోసం తప్పుడు ఆరోపణలు చేసే నేతలు వార్తల్లో ప్రముఖంగా ఉండొచ్చేమో కానీ ప్రజల మనస్సులు గెలవలేరని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. యావద్దేశం కేంద్రానికి సపోర్ట్ చేస్తే 'సాహెబ్' వచ్చి తమ ప్రయత్నాలను సభలో పరిహాసం చేస్తున్నారని పరోక్షంగా కాంగ్రెస్ అగ్రనేత తీరుపై విమర్శలు గుప్పించారు మోదీ. ఆపరేషన్ సిందూర్ విషయంలో ప్రపంచ మద్దతు దొరికింది కానీ, కాంగ్రెస్ మద్దతు దొరకలేదని, తనను విమర్శించడమే ఆ పార్టీ పనిగా పెట్టుకుందని మండిపడ్డారు. స్వార్థ రాజకీయాల కోసం సైన్యాన్ని తక్కువ చేసి మాట్లాడారని విమర్శించారు. ఈ సందర్భంగా విపక్షాల తీరుపై దేశమంతా నవ్వుకుంటోందని మోదీ అన్నారు. పాకిస్థాన్‌ను కాంగ్రెస్ వెనకేసుకురావడం దురదృష్టకరమని ఆరోపించారు. పాక్‌కు పైలట్ అభినందన్ చిక్కినప్పుడు కూడా ఇలాగే మాట్లాడారని, కానీ ఆయనను సురక్షితంగా భారత్ తెచ్చామని చెప్పారు. తాను ఎప్పుడూ ప్రజాపక్షమేనని, ప్రజల మనోభావాలు, వారు తనపై ఉంచిన నమ్మకాన్ని దృష్టిలో ఉంచుకుని భారత రక్షణ దళాలకు పూర్తి స్వేచ్ఛనిచ్చామని చెప్పారు. మన సాయుధ బలగాలు కేవలం 22 నిమిషాల్లోనే ఆపరేషన్ లో కీలకమైన దాడులు పూర్తి చేశాయని, 100 శాతం లక్ష్యాన్ని పూర్తి చేశామని మోదీ చెప్పడంతో అధికార సభ్యులు బల్లలు చరుస్తూ హర్షధ్వానాలు వ్యక్తం చేశారు. పహల్గాం దాడి తర్వాత భారత్ గట్టిగా స్పందిస్తుందని పాక్ ఆలోచన చేసిందని, ఆ పని తాము చేసి చూపించామని ప్రధాని చెప్పారు. ఆపరేషన్ సిందూర్ తర్వాత మాస్టర్ మైండ్స్‌కు నిద్ర దూరమైందని చెప్పారు.

**బుల్లెట్ కు ఫిరంగులతో సమాధానం**

"మే 9 రాత్రి అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ నాతో ఫోన్‌లో మాట్లాడేందుకు ప్రయత్నించారు. ఆ సమయంలో నేను సైనికులతో సమావేశంలో ఉన్నాను. ఆ తర్వాత జేడీ వాన్స్‌కు తిరిగి ఫోన్ చేశాను. మూడు, నాలుగు సార్లు ఫోన్ చేశారు ఏంటి విషయం అని అడిగాను. పాకిస్థాన్ భారీగా దాడులు చేసేందుకు సిద్ధమవుతోందని వాన్స్ చెప్పారు. పాక్ ఎలాంటి దాడి చేసినా తాము చూసుకుంటామని వాన్స్‌కు చెప్పా. బుల్లెట్‌కు సమాధానం ఫిరంగులతో చెబుతామని వాన్స్‌కు బదులిచ్చాను. మే 9, 10న దాడి చేసి పాకిస్థాన్ సైనిక సామర్థ్యాలను తీవ్రంగా దెబ్బతీశాం. పాకిస్థాన్‌కు ఎవరు సహాయం చేసినా, చూస్తూ ఊరుకునేది లేదని చెప్పాం. పాకిస్థాన్ మళ్లీ ఎలాంటి కుయుక్తులు చేసినా, ఆపరేషన్ సిందూర్ కొనసాగుతుంది. పాక్ ఎలాంటి దుశ్చర్యలకు పాల్పడినా దీటుగా బదులిస్తాం." అని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు.

**అణు హెచ్చరికలకు బెదరలేదు**

పాక్ అణు హెచ్చరికలకు బెదరలేదని, అదంతా అబద్ధమని తాము నిరూపించామని మోదీ చెప్పారు. న్యూక్లియర్ బ్లాక్‌మెయిల్ కు భారత్ లొంగే ప్రసక్తే లేదన్నారు. పాక్‌కు ఏళ్ల తరబడి గుర్తుండే పాఠం భారత సైన్యం ఇచ్చిందని చెప్పారు. త్రివిధ దళాల సమన్వయానికి ఆపరేషన్ సిందూర్ నిదర్శనమని, మేడిన్ ఇండియా డ్రోన్లు, మిసైళ్లు పాక్‌ను చీల్చిచెండాడాయని అన్నారు. ఉగ్రవాద ప్రభుత్వాన్ని, ఉగ్రనేతలను తాము వేర్వేరుగా చూడమని చెప్పారు. పాక్ ఉగ్రవాదంపై తీసుకున్న చర్యలకు గానూ 193 దేశాల్లో కేవలం 3 దేశాలే పాక్‌ను సమర్థించాయని మోదీ వివరించారు. దాడి ఆపండని పాక్ గగ్గోలు పెట్టి వేడుకుందని, పాక్ డీజీఎంవో ఫోన్ చేసి వేడుకున్నారని తెలిపారు. పాక్ మళ్లీ దాడి చేసే సాహసం చేస్తే భారీ మూల్యం చెల్లించుకోక తప్పదని, ఆపరేషన్ సిందూర్ కొనసాగుతుందని మోదీ హెచ్చరించారు.

## పాక్ కోసం కాంగ్రెస్

పాక్ కోసం కాంగ్రెస్ దిగజారిపోతోందని మోదీ తన ప్రసంగంలో తప్పుపట్టారు. పాక్ ఎజెండాను కాంగ్రెస్ దిగుమతి చేసుకున్నట్టు ఉందన్నారు. కాంగ్రెస్, ఆ పార్టీ మిత్రపక్షాలు పాక్ అధికార ప్రతినిధులుగా మారాయన్నారు. సైన్యం విజయవంతంగా సర్జికల్ స్ట్రైక్స్ జరిపితే రుజువులు చూపించాలని అడుగుతోందని, అదేమంత పెద్ద విషయం కాదని అంటోందని మండిపడ్డారు. సాక్ష్యాలకేమీ కొదవలేదని, అంతా కళ్లముందే ఉందని మోదీ సుస్పష్టం చేశారు. దేశ భద్రతపై కాంగ్రెస్‌ది ఎప్పుడూ రాజీ ధోరణేనని అన్నారు ప్రధాని మోదీ. తాము పాక్‌కు ఇచ్చిన 'మోస్ట్ ఫేవర్డ్ నేషన్'ను రద్దు చేశామని, అట్టారి మూసేశామని, సింధూ జలాల ఒప్పందాన్ని రద్దు చేశామని చెప్పారు. నదీ జలాల పరిష్కార బాధ్యతను నెహ్రూ వరల్డ్ బ్యాంకుకు అప్పగించారని.. నది మనది నీళ్లు మనది పెత్తనం మాత్రం వాళ్లదని ఆక్షేపణ తెలిపారు. 80 శాతం నీళ్లు పాక్‌కు అప్పగించారని చెబుతూ.. ఇదేం తెలివి? ఇదేం దౌత్యనీతి అని ప్రధాని నిలదీశారు.

# 30 నిమిషాల్లోనే పాక్‌కు లొంగిపోయారు

- మన సైనికుల చేతులు కట్టివేశారు
- పాక్ తో పోరాడే ఆలోచనలేదని చెప్పారు
- ప్రధానమంత్రి పబ్లిసిటీకి సైన్యాన్ని వాడుకుంటున్నారు
- లోక్ సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఫైర్



**ఢిల్లీ, మహా :** పహల్గాం ఉగ్రదాడి అమానుషమని, ఈ దాడి అనంతరం చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌కు ప్రతిపక్షాలు ముక్తకంఠంతో ప్రభుత్వానికి మద్దతు తెలిపాయని, ఇందుకు తాము గర్విస్తున్నామని లోక్‌సభ కాంగ్రెస్ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ అన్నారు. ఆపరేషన్ సిందూర్, పహల్గాం ఉగ్రదాడి ఘటనపై లోక్‌సభలో రెండో రోజైన మంగళవారం నాడు జరిగిన ప్రత్యేక చర్చలో రాహుల్ మాట్లాడారు. పహల్గాం ఉగ్రదాడిలో పర్యాటకులను అత్యంత కిరాతకంగా కాల్చి చంపారని రాహుల్ మండిపడ్డారు. ఉగ్రదాడిలో పిల్లలు, యువకులు, వృద్ధులు చనిపోయారని, భార్య కళ్ల ముందే భర్తను కాల్చి చంపేశారని ఆవేదన వ్యక్తం చేశారు. విపక్షాలుగా దేశ భద్రత విషయంలో తాము ప్రభుత్వానికి అండగా నిలిచామని, ఆపరేషన్ సిందూర్‌కు ముక్తకంఠంతో మద్దతు తెలిపామని చెప్పారు. పహల్గాం ఉగ్రదాడి ఘటన పాకిస్థాన్ పనేనని, పాక్ దుశ్చర్యను ప్రతి ఒక్కరూ ఖండించారని రాహుల్ అన్నారు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా అందరూ ఏకతాటిపై నిలిచారని చెప్పుకొచ్చారు.

**సైన్యానికి స్వేచ్ఛ ఇవ్వలేదు**

ఆపరేషన్ సిందూర్ సమయంలో భారత సైన్యానికి కేంద్ర ప్రభుత్వం పూర్తి స్వేచ్ఛ ఇవ్వలేదని రాహుల్ గాంధీ ఆరోపించారు. ఉగ్రస్థావరాలను మాత్రమే లక్ష్యంగా చేసుకోవాలని వాయుసేనకు ఆదేశాలు ఇవ్వటంతో భారత యుద్ధవిమానాలు పాకిస్థాన్ సైన్యానికి లక్ష్యంగా మారాయని చెప్పారు. ఆపరేషన్ సిందూర్ ప్రారంభమైన 30 నిమిషాలకే భారత్ డీజీఎంవో ద్వారా తాము ఉద్రిక్తతలు కోరుకోవడం లేదనే విషయాన్ని కేంద్ర ప్రభుత్వం పాకిస్థాన్‌కు తెలియజేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. పాకిస్థాన్‌తో యుద్ధం చేసే ఆలోచన కేంద్ర ప్రభుత్వానికి లేదని చెప్పడానికి ఇది నిదర్శనమని చెప్పారు. ప్రధాని మోదీ తన ఇమేజ్ కోసం, పబ్లిసిటీ కోసం సైనికులను వినియోగించుకుంటున్నారని రాహుల్ తీవ్ర ఆరోపణలు చేశారు. యుద్ధం విషయంలో డొనాల్డ్ ట్రంప్ మధ్యవర్తిత్వం వహించకపోతే అదే విషయాన్ని ప్రధాని మోదీ సభకు వచ్చి చెప్పాలని సవాల్ విసిరారు. "ఆపరేషన్ సిందూర్ 22 నిమిషాల్లో పూర్తయ్యిందని రక్షణమంత్రి చెప్పారు. పాక్ సైనిక స్థావరాలపై దాడి చేయలేదని ప్రభుత్వమే చెప్పింది. పాక్ మిలటరీ స్థావరాలపై దాడి చేయలేదని చెప్పారు. ఆపరేషన్ సిందూర్ విషయంలో మన సైనికుల చేతులు కట్టివేశారు. అర్థరాత్రి 1.35కు పాకిస్థాన్‌తో మాట్లాడామని రాజ్‌నాథ్ చెప్పారు. దాడి ప్రారంభించి కేవలం 30 నిమిషాల్లోనే పాకిస్థాన్‌కు భారత్ లొంగిపోయింది. ఉద్రిక్తతలు పెంచే ఆలోచన లేదని పాక్‌తో చెప్పామని రాజ్‌నాథ్ చెప్పారు. అంటే పాకిస్థాన్‌తో పోరాడే ఆలోచన లేదని రాజ్‌నాథ్ చెప్పారు. అసలు పాకిస్థాన్‌తో యుద్ధం చేసే ఆలోచనే రాజ్‌నాథ్ చెప్పకనే చెప్పారు. ఆపరేషన్ సిందూర్ విషయంలో రాజకీయ లబ్ధి కోసం ప్రయత్నించారు. ఎయిర్‌క్రాఫ్ట్‌లను నష్టపోయామని ఎయిర్‌ఫోర్స్ అధికారులు చెప్పారు. జెట్ విమానాల నష్టానికి కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహిచాలి. పాక్ సైనిక స్థావరాలపై దాడి చేయలేదని అనిల్ చౌహాన్ చెప్పారు. పాక్ కేవలం ఉగ్రస్థావరాలపైనే దాడి చేశామని రాజ్‌నాథ్ చెప్పారు. "అని రాహుల్ గాంధీ తెలిపారు. 1971 యుద్ధంలో సైన్యానికి ఇందిరాగాంధీ పూర్తి స్వేచ్ఛనిచ్చారు. ఆపరేషన్ సిందూర్‌లో మాత్రం ఈ ప్రభుత్వం సైనికుల చేతులు కట్టేసింది." అని రాహుల్ గాంధీ అన్నారు.

# ప్రభుత్వంపై పోరుకు సిద్ధం

## రైతు సమస్యలపై రాజీలేని పోరాటం చేద్దాం

- మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సంచలన వ్యాఖ్యలు
- బాబు, మోదీ ప్రయోజనాలే రేవంత్ రెడ్డి కాపాడుతుండు
- కాంగ్రెస్, బీజేపీ పరస్పర విమర్శలతో కాలయాపన చేస్తున్నరు
- పార్టీ శ్రేణులను క్షేత్రస్థాయి పోరాటాల్లో కార్యోన్ముఖుల్ని చేయాలి
- ఎట్టి పరిస్థితుల్లోనైనా బనకచర్ల ప్రాజెక్టును నిలువరించాల్సిందే
- బీఆర్ఎస్ శ్రేణులకు గులాబీ దళపతి కేసీఆర్ పిలుపు



**హైదరాబాద్, మహా:** గులాబీ దళపతి, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సంచలన ప్రకటన చేశారు. ప్రజా సమస్యల పరిష్కారమే దిశగా రేవంత్ ప్రభుత్వంపై పోరాడాలని గులాబీ శ్రేణులకు పిలుపునిచ్చారు. గులాబీ నేతలతో ఎర్రవల్లి ఫాంహౌస్‌లో మంగళవారం కేసీఆర్ సమావేశం అయ్యారు. ఈ మేరకు కేసీఆర్ ప్రకటన విడుదల చేశారు. రేవంత్ ప్రభుత్వం విఫలమైన నేపథ్యంలో రాష్ట్ర రైతాంగ సంక్షేమం, వ్యవసాయ సంక్షోభాన్ని నివారించడం కోసం రాజీలేని పోరాటాలు మరింత ఉధృతం చేయాలని దిశానిర్దేశం చేశారు. తెలంగాణ సాగునీటి రంగాన్ని ఆగం చేసే దిశగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్మించనున్న బనకచర్ల ప్రాజెక్టును ఎట్టిపరిస్థితుల్లోనూ నిలువరించాల్సిందేనని ఆదేశించారు. అందుకు బీఆర్ఎస్ పార్టీ శ్రేణులను క్షేత్ర స్థాయిలో పోరాటాల కోసం కార్యోన్ముఖులను చేయాలని మార్గనిర్దేశం చేశారు. రాష్ట్ర రైతాంగ సంక్షేమం కాపాడటం... వ్యవసాయ సంక్షోభాన్ని నివారించడంతో పాటు రాష్ట్ర ప్రభుత్వ పాలన వైఫల్యాలను ఎండగడుతూ తెలంగాణ ప్రజల ప్రయోజనాలను కాపాడేందుకు పార్టీ తరఫున క్షేత్రస్థాయిలో చేపట్టాల్సిన కార్యాచరణ మీద ఎర్రవెల్లి నివాసంలో అధినేత కేసీఆర్ సుదీర్ఘ సమావేశం నిర్వహించారు.

**రాష్ట్రంలో యూరియా కొరత..**

తెలంగాణ రైతుల ప్రయోజనాలను ఫణంగా పెట్టి ఆంధ్రా ప్రయోజనాలను కాపాడేందుకు విధానాలను అమలుచేయడం దుర్మార్గమని మండిపడ్డారు. తమను నమ్మిన పాపానికి, రైతాంగానికి.. శాశ్వత అన్యాయం వడిగడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వ దుర్మార్గపు వైఖరిని తీవ్రంగా ఎండగట్టాలన్నారు. ఇక్కడ చంద్రబాబు..అక్కడ మోడీల ప్రయోజనాలను కాపాడేందుకు రాష్ట్ర సీఎం తహతహలాడుతుండడాన్ని సమాజం గమనిస్తున్నదన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టును ఉద్దేశాపూర్వకంగా ప్రభుత్వం పండబెట్టిందని ఫైర్ అయ్యారు. వానాకాలం నాట్లు అయిపోతున్నా కూడా ఇంతవరకు రైతాంగానికి సాగునీరు అందించని ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని ప్రజాక్షేత్రంలో నిలదీయాలన్నారు. కన్నేపల్లి పంప్ హౌస్ దగ్గర గోదావరి జలాలను ఎత్తిపోయాలని, పంపులను ఆన్ చేసి.. చెరువులు, కుంటలు, రిజర్వాయర్లను నింపాలన్నారు. రాష్ట్రంలో యూరియా కొరత తీవ్రంగా ఉందని, ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని నిర్లక్ష్యం చేయడం క్షమించరాని నేరమని, దీని మీద పోరాటాలు చేయాలని సూచించారు. కాంగ్రెస్, బీజేపీ పరస్పరం ఒకరి మీద ఒకరు విమర్శలు చేసుకుంటున్నాయని, కాలయాపన చేస్తూ రాష్ట్ర ప్రజల సమస్యలను గాలికి వదిలేస్తున్నారని మండిపడ్డారు. దీనిమీద బీఆర్ఎస్ పార్టీ గట్టిగా రెండు పార్టీలను నిలదీయాలని చుక్కపారు. ఇప్పటికే ప్రజా సమస్యల మీద పోరాడేందుకు బీఆర్ఎస్ విద్యార్థి విభాగాన్ని బలోపేతం చేస్తున్న దిశగా.. మిగతా అన్ని అనుబంధ వ్యవస్థలను బలోపేతం చేయాలన్నారు. వాళ్లను క్షేత్రస్థాయి పోరాటంలో ప్రజలతో మమేకం చేయాలని కేసీఆర్ అభిప్రాయపడ్డారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రులు, పార్టీ సీనియర్ నేతలు తన్నీరు హరీష్‌రావు, జి. జగదీశ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో పార్టీ అధినేత గులాబీ శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు

# మీనాక్షి సమీక్ష

(మొదటిపేజీ తరువాయి)



సంస్థాగత నిర్మాణం పైన రాష్ట్రంలోని కార్పొరేషన్ లు, బోర్డులలో ఉండే డైరెక్టర్లు, మెంబర్ల నియామకాలపై కూడా చర్చ జరిగింది. ఇప్పటికే జిల్లా ఇంచార్జ్ లు, పార్లమెంట్ ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు పలు దఫాలుగా సమావేశాలు నిర్వహించి ప్రతి అసెంబ్లీ నియోజక వర్గానికి ఇద్దరు చొప్పున ఆశావహుల పేర్లను సిపారసు చేశారు. జిల్లా ఇంచార్జ్ లు, ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, డీసీసీలు కలిసి వాటికి సంబంధించిన నివేదికలను మీనాక్షి నటరాజన్ కి, మహేష్ కుమార్ గౌడ్ కి అందజేశారు. నియోజక వర్గానికి ఇద్దరు చొప్పున ప్రభుత్వ సంస్థలలో నియమించే వారిలో సామాజిక న్యాయం పాటిస్తూ ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీలకు మహిళలకు తగిన ప్రాధాన్యత ఇస్తూ పేర్లను సిపారసు చేయగా, 60 శాతం మంది అభ్యర్థులను 50 ఏళ్ల లోపు వారికి ప్రాధాన్యత ఇవ్వాలని నిర్ణయించారు. నివేదికలు అన్ని ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ లకు అందిన నేపథ్యంలో నేడో, రేపో పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, మీనాక్షి నటరాజన్ లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో భేటీ కానున్నారు. సమావేశం పూర్తికాగానే డైరెక్టర్ల పోస్టులు, ప్రభుత్వ సంస్థలలో సభ్యుల పోస్టుల నియామకాలు జరిగే అవకాశాలు ఉన్నాయి. డీసీసీలకు సంబంధించిన జాబితా కూడా విడుదలయ్యే అవకాశాలున్నాయి. నాన్ స్టాప్ సమావేశాలలో సంస్థాగత నిర్మాణానికి సంబంధించిన అంశాలపై, పార్టీ పదవులు, ప్రభుత్వ సంస్థలలో సభ్యుల నియమాకాలపైనే చర్చించినట్లు నేతలు తెలిపారు. దాదాపు పది గంటల పాటు పది జిల్లాలకు సంబంధించిన సమగ్ర సమీక్షను మీనాక్షి నటరాజన్ నిర్వహించారు. ఇప్పటికే వివిధ మార్గాల్లో అందిన నివేదికలు, తాజా సమావేశం అంశాలన్నీ సమీక్షించి.. వీటిపై సీఎంతో తుది నిర్ణయం తీసుకునే అవకాశాలున్నాయి.

# బీజేపీ నా ఇల్లు

- హైకమాండ్ ఆదేశిస్తే మళ్ళొస్తా
- గోషామహల్ కు ఉప ఎన్నిక రాదు
- బిజెపి చీఫ్ వెనుకా కుట్రలు
- ఎమ్మెల్యే రాజాసింగ్

**హైదరాబాద్, మహా :** బీజేపీ తన ఇల్లని, హైకమాండ్ ఆదేశిస్తే పార్టీలో చేరుతానని గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ అన్నారు. తెలంగాణ బీజేపీలో కొన్ని దుష్ట శక్తులున్నాయని, తన రాజీనామా ఆమోదం వెనుక వాళ్ల కుట్రలు పనిచేశాయని అన్నారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. బీజేపీలో కొన్ని తప్పులు జరుగుతున్నాయని చెప్పారు. తన రాజీనామాపై హైకమాండ్ విచారణ చేస్తుందని భావించానని, అది జరగలేదని అన్నారు. ఇక్కడ జరుగుతున్న అన్యాయంపై అమిత్ షాకు బేగంపేట విమానాశ్రయంలో చెప్పానని అన్నారు. ఆ తర్వాత పరిణామాలతోనే తాను రాజీనామా చేసినట్టు వెల్లడించారు. పదకొండేండ్లుగా తనని ఇబ్బంది పెట్టినా భరించానని, ఇంకా ఎన్నేండ్లు భరించాలని భావించే రాజీనామా చేసినట్టు చెప్పారు. బీజేపీలో ఉన్న ఎంపీలు, ఎమ్మెల్యేలకు కనీస మర్యాద దక్కడం లేదని అన్నారు. అవమానాలు తట్టుకోలేకే పలువురు నేతలు బీజేపీని వీడారని అన్నారు. పార్టీలోకి తిరిగి రావాలని హైకమాండ్ ఆదేశిస్తే మళ్లీ జాయిన్ అవుతానని చెప్పారు. బీజేపీ స్టేట్ చీఫ్ రాంచందర్ రావు ఫైటర్ లా పార్టీని ముందుకు నడిపిస్తున్నారని అన్నారు. ఆయన వెనుక కూడా కుట్రలు జరుగుతున్నాయని చెప్పారు.

# తుమ్మల రాజీనామాకు సిద్ధమా?

## యూరియాపై నాది అబద్ధమైతే నేను రెడీ

సీఎం రేవంత్‌ను పని చేయనివ్వడం లేదు

ఖమ్మం, నల్గొండ బ్యాచ్ తో ఇక్కట్లు.. రాబోయే రోజుల్లో ఖమ్మం జిల్లా బీజేపీ అడ్డా

బీసీల పేర్లతో ముస్లింలకు రిజర్వేషన్లు ఇవ్వడం న్యాయమా?

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామ చందర్ రావు సంచలన వ్యాఖ్యలు



**ఖమ్మం, మహా:** రాబోయే రోజుల్లో ఖమ్మం జిల్లా బీజేపీ అడ్డా కాబోతోందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు ధీమా వ్యక్తం చేశారు. మంగళవారం ఖమ్మం పర్యటించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు మాట్లాడుతూ.. ఖమ్మం, నల్గొండ జిల్లా నేతలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని పని చేయనివ్వడం లేదని అన్నారు. సీఎం రేవంత్ కుర్చీ కాపాడుకోవడం కోసమే తన సమయాన్ని వెచ్చించాల్సి వస్తుందని, అందువల్లే మీనాక్షి నటరాజన్ పాదయాత్ర కూడా చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఎద్దేవా చేశారు. యూరియా విషయంలో మంత్రి తుమ్మల నాగేశ్వరావుకి సవాల్ రామచంద్ర రావు సవాల్ విసిరారు. ఆర్టీఐ చట్టం ద్వారా వివరాలు సేకరిద్దాం అని, తనది తప్పైతే రాజీనామా చేస్తానంటూ సవాల్ చేశారు.

### ఒక్క శాతం తగ్గిన ఊరుకోం..

కమ్యూనిస్టులు ఖమ్మం జిల్లా వారి కంచుకోట అనుకుంటే భవిష్యత్‌లో ఖచ్చితంగా బీజేపీ అడ్డగా మారుతుందని రామచందర్ రావు పేర్కొన్నారు. 'చాలా మంది కమ్యూనిస్టులు బీజేపీలోకి వస్తామని అంటున్నారు. కమ్యూనిస్టులు దేశవ్యాప్తంగా కాదు, ప్రపంచ వ్యాప్తంగా తుడుచుకుపోయారు. కమ్యూనిస్టులను నేను అవమానించడం లేదు. ఒకటి రెండు చోట్ల ఆ పార్టీ, ఈ పార్టీతో పొత్తు పెట్టుకుని గెలిచారు. 42 శాతం రిజర్వేషన్లు బీసీలకు ఇవ్వాలి, కానీ అందులో ముస్లింలకు రిజర్వేషన్ కల్పించకూడదు. బీసీ బిల్లుకు బేషరతుగా మద్దతు ఇచ్చింది బీజేపీ మాత్రమే. 42 శాతం బీసీలకు రిజర్వేషన్ ఇవ్వాల్సిందే. ఒక్క శాతం తగ్గిన ఊరుకునేది లేదు' అని హెచ్చరించారు. బీసీ రిజర్వేషన్ కాదు, ముస్లింల రిజర్వేషన్ అని, తాము ముస్లింలకు వ్యతిరేకం కాదన్నారు. ఖమ్మంలో కూడా బీజేపీని గెలిపించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని, తెలంగాణ, ఖమ్మం జిల్లా ప్రజలు బీజేపీ మీద విశ్వాసంతో ఉన్నారని పేర్కొన్నారు. ఖమ్మం, నల్గొండ బ్యాచ్ ముఖ్యమంత్రుల పాలన రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా నడిపించడంలో విఫలమైందని మండిపడ్డారు. బిజెపి జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు తాండ్ర వినోద రావు, గేటేల విద్యాసాగర్, ఈవి రమేష్, కొండపల్లి శ్రీధర్ రెడ్డి, దేవకీ వాసుదేవరావు, సన్నీ ఉదయ ప్రతాప్, గల్లా సత్యనారాయణ, గోంగూర వెంకటేశ్వర్లు, కొల్లిపాక శ్రీదేవి, నున్న రవికుమార్, నంబూరి రామలింగేశ్వరరావు, విజయరాజు, రవి రాథోడ్, పుల్లారావు యాదవ్, అల్లిక అంజయ్య, దొంగల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# పహల్గాం ఉగ్ర దాడి బాధ్యత ఎవరిది?

## హోంమంత్రి రాజీనామా చేశారా?

ప్రియాంక గాంధీ ఫైర్

(మొదటిపేజీ తరువాయి)

"టీఆర్ఎఫ్ అనేది కొత్తగా రాలేదు. కశ్మీర్‌లో పలుచోట్ల దాడులు చేసింది. 2024లో టీఆర్ఎఫ్ దాడిలో 9 మంది చనిపోయారు, అనేకమంది గాయపడ్డారు. టీఆర్ఎఫ్ వరుసగా దాడులు చేస్తుంటే కేంద్రం ఏం చేస్తున్నట్లు? పహల్గాం ఉగ్ర దాడి మన నిఘా సంస్థల వైఫల్యం కాదా? పహల్గాం ఉగ్ర దాడి బాధ్యత ఎవరిది? హోంమంత్రి లేదా ఐబీ చీఫ్ ఎవరైనా రాజీనామా చేశారా? మణిపూర్‌లో అల్లర్లకు బాధ్యత ఎవరు తీసుకుంటారు? ఆపరేషన్ సిందూర్‌కు మేమంతా ముక్తకంఠంతో మద్దతిచ్చాం. మన సైనికులు ఎంతో ధైర్యసాహసాలతో పోరాడారు. సైనిక బలగాల పోరాటాన్ని మీరు రాజకీయ లబ్ధికి వాడుకుంటున్నారు. పాకిస్థాన్ ఫోన్ చేసి కాళ్లబేరానికి వచ్చిందని అమిత్ షా అన్నారు. మనదేశంలోకి వచ్చి దాడులు చేసిన వారిని ఎందుకు క్షమించాలి?" అని ప్రియాంక ప్రశ్నించారు. 2008 బాట్లా హౌస్ ఎన్‌కౌంటర్‌లో టెర్రరిస్టులను చంపినందుకు సోనియా గాంధీ కంటతడి పెట్టారంటూ హోంమంత్రి అమిత్‌షా ఆరోపించడాన్ని ప్రియాంక గాంధీ తిప్పికొట్టారు. తన కుటుంబం కూడా వ్యక్తిగతంగా నష్టపోయిందన్నారు. ఉగ్రవాదుల చేతిలో తన తండ్రి ప్రాణాలు కోల్పోయినప్పుడు తన తల్లి కన్నీళ్లు పెట్టుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

# సిటీ పర్యావరణ హితంగా మారాలి

## పాతబస్తీ మెట్రో పరుగులు పెట్టాలి

### కొత్వాల్‌గూడ జంక్షన్‌లో ఇండియా గేట్ లాంటి ల్యాండ్ మార్క్
### హైదరాబాద్ ప్రగతిపై సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష



(మొదటిపేజీ తరువాయి)

ఢిల్లీ, ముంబయి, చెన్నై వంటి నగరాల్లో సమస్యలను అధ్యయనం చేయాలని పేర్కొన్నారు. హైదరాబాద్ నగరంలో మంచినీరు, మురుగు నీటి సరఫరా వ్యవస్థను పూర్తిగా సంస్కరించాలన్నారు. ప్రజలకు మెరుగైన సేవలు అందేలా హైదరాబాద్ నగర మంచినీటి సరఫరా సీవరేజీ బోర్డు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సీఎం ఆదేశించారు. బోర్డు తమకున్న వనరులను ఏ విధంగా సద్వినియోగం చేసుకోవాలనే అంశంపై ప్రత్యేక ప్రణాళిక రూపొంచుకోవాలని ఆయన సూచించారు. ఓఆర్ఆర్ పరిధిలోని వారసత్వ కట్టాలను పరిరక్షించి వాటిని పర్యాటక ప్రదేశాలుగా తీర్చిదిద్దేందుకు కులీకుతుబ్ షాహీ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ మార్గదర్శకాలను సవరించి మరింత బలోపేతం చేయాలని సీఎం ఆదేశించారు.

**పాతబస్తీలో మెట్రో అనుమతులు**

పాతబస్తీలో మెట్రో పనుల కోసం అవసరమైన నిధులు ఇప్పటికే విడుదల చేసినందున పనులు వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. మెట్రో ఇతర ఫేజ్‌ల అనుమతులు, తదితర విషయాల్లో జాప్యం జరిగితే సహించేది లేదని హెచ్చరించిన సీఎం రేవంత్‌రెడ్డి కేంద్ర పట్టణాభివృద్ధి శాఖతో సమన్వయం చేసుకుంటూ త్వరగా పనులు పట్టాలెక్కేలా చూడాలని అధికారులకు సూచించారు. ప్యారడైజ్ జంక్షన్ నుంచి శామీర్‌పేట ఓఆర్ఆర్ వరకు ఎలివేటేడ్ కారిడార్ పనులు వేగవంతం చేయాలని సీఎం ఆదేశించారు. మూసీ రివర్ ఫ్రంట్‌కు ప్రతీకగా కొత్వాల్‌గూడ జంక్షన్‌లో ఇండియా గేట్, గేట్ వే ఆఫ్ ఇండియా, చార్మినార్ లాంటి ఓ ల్యాండ్ మార్క్‌ను నిర్మించాలని సీఎం సూచించారు. మూసీపై బ్రిడ్జికం బ్యారేజీలకు ప్రణాళికలు చేయాలన్నారు. అనుమతులు, నిబంధనల విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డి అధికారులకు స్పష్టం చేశారు.

**అధునాతన వసతులతో హోటల్**

మీరాలం ట్యాంక్ ఎదుట ఏర్పాటు చేసిన ఎస్టీపీలు వాటి సామర్థ్యానికి అనుగుణంగా పని చేసేలా చూడాలని సీఎం అన్నారు. జూ పార్క్, మీరాలం ట్యాంక్ సమీపంలో పర్యాటకులు బస చేసేందుకు వీలుగా అధునాతన వసతులతో హోటల్ నిర్మించాలన్నారు. జూపార్క్, మీరాలం ట్యాంక్‌తోపాటు నగరాన్ని వీక్షించేలా హోటల్ ఉండాలని సీఎం అభిప్రాయపడ్డారు. ఈ సమీక్షలో సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఉన్నతాధికారులు జయేష్ రంజన్, మాణిక్ రాజ్, ఇలంబర్తి, శ్రీదేవి, సర్ఫరాజ్ అహ్మద్, ఆర్.వి.కర్ణన్, హైడ్రా కమిషనర్ రంగనాథ్, కమిషనర్ కే.శశాంక, అశోక్ రెడ్డి, ఎన్.వి.ఎస్.రెడ్డి, నరసింహారెడ్డి, గౌతమి తదితరులు పాల్గొన్నారు.

# బీసీలకు న్యాయం చేస్తాం

- రేపటి నుంచే పాదయాత్ర, శ్రమదానం
- ఆగస్టు 6 వరకు జిల్లాల పర్యటన
- టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్



**హైదరాబాద్,మహా:** రేపటి నుంచి పాదయాత్ర, శ్రమదానం ప్రారంభించనున్నట్లు పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమాలు ఆగస్టు 6 వరకు కొనసాగుతాయన్నారు. పరిగి నుంచి పాదయాత్ర ప్రారంభమై వరంగల్ జిల్లా వర్ధన్నపేట వరకు సాగుతుందన్నారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో పరిగి, మెదక్ జిల్లాలో ఆందోల్, నిజామాబాద్ జిల్లాలో ఆర్మూర్, ఆదిలాబాద్ జిల్లాలో ఖానాపూర్, కరీంనగర్ జిల్లాలో చొప్పదండి,వరంగల్ జిల్లాలో వర్ధన్నపేటలో జరుగుతాయని వివరించారు. సీఎం రేవంత్ రెడ్డితో మాట్లాడి ఢిల్లీకి వెళ్లే కార్యక్రమం గురించి చర్చ ఉంటుందన్నారు.పది ఉమ్మడి జిల్లాల ఇంచార్జ్ లు,ఉపాధ్యక్షులు,ప్రధాన కార్యదర్శి లతో మంగళవారం సమావేశం నిర్వహించామని, నామినేటెడ్ పోస్ట్ లపై సుదీర్ఘ చర్చ జరిగిందన్నారు. కార్పొరేషన్ల పోస్ట్ లు, డైరెక్టర్ల నియామకానికి సీఎం రేవంత్ రెడ్డితో చర్చించి నిర్ణయాలు తీసుకుంటామన్నారు.బీసీల పట్ల కవిత పది ఏండ్లు అధికారంలో ఉండి బీసీల గురించి ఎందుకు మాట్లాడలేదని ప్రశ్నించారు.ఇప్పుడు ఆమె బీసీల గురించి ఒలకబోసిన ఎవరు నమ్మరని స్పష్టం చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక రెండు చట్టాలు తీసుకొచ్చామని, ఎవరెన్ని చెప్పినా బీసీలకు కాంగ్రెస్ న్యాయం చేస్తుందని అన్నారు. గంగుల కమలాకర్ పది ఏండ్లు మంత్రిగా ఉండి బీసీల రిజర్వేషన్ ను తగ్గిస్తే ఎందుకు మాట్లాడలేదని ప్రశ్నించారు. ముఖేష్ గౌడ్ హైదరాబాద్ కాంగ్రెస్ పార్టీకి సేవ చేశాడు.. శివశంకర్ విగ్రహం పెట్టాలని అడుగుతున్నారు. సీఎంతో మాట్లాడి విగ్రహం పెట్టించేందుకు ప్రయత్నిస్తానని అన్నారు.

# బీజేపీతో బీఆర్ఎస్ చీకటి ఒప్పందం

### సి.ఎం.రమేశ్ వ్యాఖ్యలపై కేటీఆర్ ఎందుకు సవాల్ చేయట్లేదు
### మంత్రి సీతక్క కీలక వ్యాఖ్యలు




**హైదరాబాద్, మహా:** బీజేపీతో బీఆర్ఎస్ పార్టీ కుమ్మక్కైందని సీఎం రమేశ్ వ్యాఖ్యలతో మరోసారి స్పష్టమైందని మంత్రి సీతక్క కామెంట్స్ చేశారు. బీజేపీ ఎంపీ సీఎం రమేశ్ చేసిన వ్యాఖ్యలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎందుకు స్పందించడం లేదని మంత్రి సీతక్క ప్రశ్నించారు. హైదరాబాద్ నుంచి కామారెడ్డి జిల్లాకు బయలుదేరిన సీతక్క నార్సింగి వద్ద మాజీ మంత్రి షబ్బీర్ అలీ నివాసంలో అల్పాహారం కోసం ఆగారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కాషాయ పార్టీతో కుమ్మక్కవడం వల్లే లోక్‌సభలో బీఆర్ఎస్ పార్టీకి డిపాజిట్లు కూడా దక్కలేదని విమర్శించారు. ప్రజాస్వామ్య పాలనను వారు సహించలేకపోతున్నారని ధ్వజమెత్తారు. బీజేపీతో కుమ్మక్కైన విషయం లోక్‌సభ ఎన్నికలతో రుజువు కావడంతో పాటు, సీఎం రమేశ్ కూడా అదే విధంగా మాట్లాడుతున్నారని అన్నారు.

**అభివృద్ధిని అడ్డుకోవడం సరికాదు..**

సీఎం రమేశ్ చేసిన ఆరోపణలపై కేటీఆర్ ఎందుకు సవాల్ చేయడం లేదో చెప్పాలని నిలదీశారు. బీజేపీతో బీఆర్ఎస్ చీకటి ఒప్పందం పెట్టుకుందని ఆరోపించారు. సీఎం రమేష్ కేటీఆర్ తనతో మాట్లాడిన విషయాన్ని ఆధారాలతో సహా నిరూపిస్తానని అంటున్న కేటీఆర్ ఎందుకు రియాక్ట్ కావడం లేదని నిలదీశారు. బీజేపీతో కుమ్మక్కు కావడం వల్లే పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులకు డిపాజిట్లు కూడా రాలేదన్నారు. బీఆర్ఎస్ పార్టీ అబద్ధాల మీద ఆధారపడి కాంగ్రెస్ ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తోందని ఫైర్ అయ్యారు. బీఆర్ఎస్ నిర్మాణాత్మక ప్రతిపక్షంగా అభివృద్ధికి సహకరించాలి కానీ అభివృద్ధిని అడ్డుకోవడం సరికాదని చురకలంటించారు.

# ఆపరేషన్ సిందూర్‌పై వాడీవేడీ చర్చ

- విపక్ష నేత ఖర్గేకు జేపీ నడ్డా క్షమాపణలు
- మానసిక సమతుల్యత కోల్పోతున్నారని నడ్డా వ్యాఖ్య
- తీవ్రంగా తప్పుబట్టిన విపక్షాలు.. క్షమాపణ చెప్పిన నేత

**ఢిల్లీ, మహా:** ఆపరేషన్ సిందూర్‌పై మంగళవారం రాజసభ్యలోనూ వాడీవేడీ చర్చ జరిగింది. ఈ క్రమంలో రాజ్యసభలో విపక్ష నేత మల్లికార్జున ఖర్గేపై సభాపక్ష నేత జేపీ నడ్డా అభ్యంతరకర వ్యాఖ్యలు చేయడం తీవ్ర వాగ్వాదానికి కారణమైంది. దీంతో అధికార, విపక్ష సభ్యుల చప్పుళ్లతో సభ కొద్దిసేపు దద్దరిల్లింది. చివరకు తన వ్యాఖ్యలను నడ్డా వెనక్కి తీసుకొని, క్షమాపణ చెప్పడంతో సభ సద్దుమణిగింది. పహల్గాం దాడి, ఆపరేషన్ సిందూర్‌పై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే దాదాపు గంటపాటు ప్రసంగించారు. ఈ క్రమంలో ప్రధాని మోదీపైనా తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఖర్గే ప్రసంగం ముగిసిన వెంటనే స్పందించిన నడ్డా.. కాంగ్రెస్ అధ్యక్షుడు 'మానసిక సమతుల్యత' కోల్పోతున్నారంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు.

**ఆ వ్యాఖ్యలపై తీవ్ర అభ్యంతరం..**

నడ్డా చర్యలను తీవ్రంగా తప్పుపట్టిన విపక్షాలు క్షమాపణ చెప్పాలంటూ బల్లలు చరుస్తూ ఆందోళన చేపట్టాయి. అనంతరం ఖర్గే కూడా మాట్లాడుతూ.. ఎన్డీయే ప్రభుత్వంలో తాను గౌరవించే మంత్రుల్లో నడ్డా కూడా ఒకరని, అయినప్పటికీ తనపై ఇలాంటి వ్యాఖ్యలు చేయడం శోచనీయమన్నారు. వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండు చేశారు. వెంటనే కేంద్ర మంత్రి నడ్డా స్పందిస్తూ.. ఇప్పటికే తన మాటలు వెనక్కి తీసుకున్నానని, క్షమాపణ కూడా చెప్పానని అన్నారు. ఖర్గే మాత్రం ఆయన స్థాయిని పట్టించుకోకుండా అభ్యంతరకరంగా మాట్లాడారని విమర్శించారు.

# బీసీ బిల్లు కోసం నిరాహార దీక్ష

- ఆగస్టు 4, 5, 6 తేదీల్లో 72 గంటల దీక్ష చేస్తా
- బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ప్రకటన
- ఢిల్లీలో ధర్నా చేద్దామంటున్నారు.. ఏమైనా సత్రం భోజనమా?
- బీహార్ అసెంబ్లీ ఎన్నికల వేళ కాంగ్రెస్ హైడ్రామా అంటూ వ్యాఖ్య

**హైదరాబాద్, మహా:** బీసీలకు 42 శాతం రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆగస్టు 4, 5, 6 తేదీల్లో 72 గంటల నిరాహార దీక్షను ప్రకటించారు. తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో నిర్వహించే ఈ నిరసన రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలపై బీసీ బిల్లును ఆమోదించేలా ఒత్తిడి తీసుకురావడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు కవిత తెలిపారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కోసం పోరాడుతున్న మా ఎజెండా బీసీలకు రాజకీయ అధికారం కల్పించడం అని అన్నారు. గతంలో 2018 పంచాయతీ రాజ్ చట్టానికి సవరణ చేయాలని తెలంగాణ జాగృతి డిమాండ్ చేయడం వల్లే రాష్ట్ర ప్రభుత్వం ఆర్డినెన్స్ జారీ చేసిందన్నారు.



కాంగ్రెస్, బీజేపీ మధ్య రహస్య ఒప్పందం..

గవర్నర్‌కు సంబంధించిన పెండింగ్ బిల్లులు, సమస్యలపై తెలంగాణ ప్రభుత్వం కోర్టులను ఆశ్రయించడానికి ఎందుకు విముఖత చూపుతోందని కవిత ప్రశ్నించారు. తమిళనాడులో, గవర్నర్ నిర్ణయం ఆలస్యం చేసినప్పుడు, వారు కోర్టుకు వెళ్లి తీర్పును పొందారన్నారు. గవర్నర్ తో పెండింగ్ లో ఉన్న విషయాలపై తెలంగాణ ప్రభుత్వం కోర్టును ఎందుకు ఆశ్రయించడం లేదని అడిగారు. కాంగ్రెస్, బీజేపీ మధ్య రహస్య ఒప్పందం కుదిరిందని, ఈ పొత్తు వల్ల తెలంగాణలో కాంగ్రెస్ నేతృత్వంలోని ప్రభుత్వం చట్టపరమైన చర్యలు తీసుకోకుండా అడ్డుకుంటోందని కవిత ఆరోపించారు. కాంగ్రెస్, బీజేపీ మధ్య రహస్య ఒప్పందం కారణంగా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఈ అంశాన్ని కోర్టుకు తీసుకెళ్లడం లేదని వ్యాఖ్యానించారు. కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాల్సి వస్తే రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టులో కేసు వేయాలని కవిత పట్టుబట్టారు.

**నిజాయితీ ఉంటే.. కోర్టులో కేసు వేయాలి..**

మంత్రి పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యలను కవిత విమర్శించారు. ఇప్పుడు పొన్నం ప్రభాకర్ మేము వెళ్లి నిరసన తెలియజేస్తాం, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు కూడా రావాలని చెబుతున్నారని గుర్తు చేశారు. ఇది ఏమైనా విందుకు ఆహ్వానమా? అని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ఢిల్లీకి అఖిలపక్ష ప్రతినిధి బృందానికి నాయకత్వం వహించాలని కోరారు. అన్ని పార్టీలు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు లేఖలు రాయలన్నారు. రాబోయే బీహార్ అసెంబ్లీ ఎన్నికల కోసం కాంగ్రెస్ పార్టీ ఈ నాటకాన్ని ప్రదర్శిస్తోందని కవిత ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీకి నిజాయితీ ఉంటే.. కోర్టులో కేసు వేయాలి అన్నారు. ప్రభుత్వ అనుమతి ఉన్నా లేకున్నా తన నిరసన కొనసాగుతుందని కవిత తెలిపారు. ఈ నిరాహార దీక్షకు మేము ప్రభుత్వ అనుమతి తీసుకుంటామన్నారు. నిరాకరిస్తే ఎక్కడ ఉన్నా తమ నిరాహార దీక్ష ప్రారంభిస్తామని ఆమె స్పష్టం చేశారు.



## గోదావరి నదీ యాజమాన్య బోర్డు చైర్మన్ గా బి.పి.పాండే

### బనకచర్ల వివాదం నేపథ్యంలో బదిలీకి ప్రాధాన్యం

**ఢిల్లీ, మహా :** గోదావరి నదీ యాజమాన్య బోర్డు చైర్మన్ గా బి.పి.పాండే నియమిస్తూ కేంద్ర జలశక్తి శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఇటీవల రెండు తెలుగురాష్ట్రాల సీఎంల భేటీలో గోదావరి నదీ యాజమాన్య బోర్డు ఆఫీసు తెలంగాణలో ఏర్పాటు చేసేందుకు రెండు రాష్ట్రాలు అంగీకరించిన నేపథ్యంలో ప్రస్తుతం కొత్త చైర్మన్ ను నియమించడం పట్ల ఆసక్తి నెలకొంది. ఓ వైపు గోదావరి బేసిన్ లో బనకచర్ల ప్రాజెక్టుపై వివాదం నెలకొన్న సమయంలో జీఆర్ఎంబీ చైర్మన్ మార్పుపై చర్చ జరుగుతోంది. గోదావరి నదీ యాజమాన్య బోర్డు ఏపీ పునర్వ్యవస్థీకరణ చట్టం ప్రకారం... 2014 సెక్షన్ 85 కింద మే 28 ఏర్పాటు చేసారు. ఈ బోర్డు కేంద్ర జలశక్తి అధీనంలో పని చేస్తుంది. గోదావరి నదిపై ప్రాజెక్టుల నిర్మాణం, నీటి వాటాల నిర్వహణ, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల మధ్య నీటి వివాదాల పరిష్కారంపై ఇది పనిచేస్తుంది. కాగా ప్రస్తుతం బోర్డు చైర్మన్ గా ఏకే ప్రధాన్ బాధ్యతలు నిర్వహిస్తుండగా... కేంద్ర జలశక్తి శాఖ బి.పి.పాండేను కొత్త చైర్మన్ గా నియమించింది.

# నాగార్జునసాగర్ నుంచి నీటి విడుదల

## 26 గేట్లు ఎత్తి నీటి విడుదల చేసిన మంత్రి ఉత్తమ్

### జులైలోనే సాగర్ నిండటం.. 18 ఏళ్ల తర్వాత ఇదే తొలిసారి

**నాగార్జున సాగర్, మహా:** నాగార్జునసాగర్ జలాశయం నిండుకుండను తలపిస్తుంది. దీంతో మంగళవారం ప్రాజెక్ట్ క్రస్ట్ గేట్లను పలువురు ఉన్నతాధికారుల సమక్షంలో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, అడ్లూరి లక్ష్మణ ఎత్తి నీటిని దిగువకు విడుదల చేశారు. ప్రాజెక్ట్ పూర్తి సామర్థ్యం 590.00 అడుగులకుగాను ప్రస్తుతం 586.60 అడుగులకు చేరింది. ప్రాజెక్ట్ గేట్లు ఎత్తిన నేపథ్యంలో.. దిగువ భాగంలోని నది పరివాహక ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. అంతేకాకుండా దాదాపు 18 ఏళ్ల తర్వాత.. నెల ముందుగానే నాగార్జునసాగర్ నుంచి నీటిని విడుదల చేయడం ఇదే తొలిసారి కావడం గమనార్హం.

**శ్రీశైలం జలాశయానికి భారీగా వరద..**

ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. సాగర్ గేట్లు ఎత్తడం చాలా సంతోషంగా ఉందన్నారు.నాగార్జునసాగర్ మనకు ఆధునిక దేవాలయమని అభివర్ణించారు. సాగర్‌కు అప్పటి ప్రధాని నెహ్రూ పునాది వేస్తే.. ఇందిరాగాంధీ ప్రారంభించారని చెప్పారు. నాగార్జునసాగర్ ప్రాజెక్ట్ ద్వారా 26 లక్షల ఎకరాల ఆయకట్టుకు నీరు అందుతుందని తెలిపారు. శ్రీశైలం జలాశయానికి సైతం భారీగా వరద నీరు వచ్చి చేరుతుంది. దీంతో ఆరు గేట్లను 10 అడుగుల మేర ఎత్తి స్పెల్‌వే ద్వారా నీటిని నాగార్జున సాగర్‌కు విడుద చేస్తున్నారు. జూరాల, సుంకేశుల ప్రాజెక్టుల నుంచి శ్రీశైలం జలాశయానికి 2,29,743 క్యూసెక్కులు నీరు వచ్చి చేరుతోంది. శ్రీశైలం నుంచి ఔట్ ఫ్లో 2,48,900 క్యూసెక్కులుగా ఉంది. ఇక ఆరు స్పిల్ వే గేట్ల ద్వారా 1,62,942 క్యూసెక్కులు నీరు విడుదల చేస్తున్నారు.



# బీసీలను మభ్య పెడుతున్న కాంగ్రెస్

### ఆగస్టు 8న కరీంనగర్‌లో బీఆర్ఎస్ భారీ బహిరంగ సభ
### మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్

**హైదరాబాద్, మహా :** రిజర్వేషన్ల పేరుతో కాంగ్రెస్ పార్టీ బీసీలను మభ్య పెడుతుందని మాజీ మంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ మండిపడ్డారు. ఆగస్టు 8వ తేదీన బీసీ సంఘాలతో కలిసి కరీంనగర్‌లో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో బీసీల భారీ బహిరంగ సభ నిర్వహించనున్నట్లు ప్రకటించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్‌ల అమలుపై మంగళవారం తెలంగాణ భవన్‌లో తలసాని శ్రీనివాస్ యాదవ్ అధ్యక్షతన బీసీ నాయకులు సమావేశమయ్యారు. అనంతరం తలసాని మీడియాతో మాట్లాడుతూ, బీసీ రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్ హంగామా చేస్తుందన్నారు. చివరికి పాత రిజర్వేషన్ల ప్రకారమే ఎన్నికలకు వెళ్తుందన్నారు. బీసీ బిల్లును కాంగ్రెస్ ప్రభుత్వం హడావిడిగా పాస్ చేసి పంపారని, ఆ తర్వాత ఆర్డినెన్స్ తెచ్చారని అన్నారు. ఆర్డినెన్స్ ను గవర్నర్ కు పంపడంతోనే ఏదో జరిగినట్లు సంబురాలు చేసుకున్నారని మండిపడ్డారు. ఢిల్లీలో 5,6,7 తేదీల్లో డ్రామాలు ఆడుబోతున్నారని, చివరిగా కేంద్రంపై నెపం పెట్టబోతున్నారన్నారు.

# ఎన్ని అప్పులున్నా పథకాలు ఆపం

- కాంగ్రెస్ అంటేనే పేదోళ్ల ప్రభుత్వం
- దొరల కోసమో, పాలకుల కోసమో పనిచేయ్యం: డిప్యూటీ సీఎం భట్టి
- పేదల అభ్యున్నతి కోసం ఇందిరమ్మ ఇండ్లు: మంత్రి శ్రీధర్ బాబు
- కేసీఆర్ పదేళ్లు పాలించినా రేషన్ కార్డులు ఇవ్వలే: స్పీకర్ గడ్డం ప్రసాద్



**రంగారెడ్డి, మహా:** ఎన్ని అప్పులున్నా రాష్ట్ర ప్రజలకు సంక్షేమ పథకాలు అమలు చేసినట్లే ఉద్యోగులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కాపాడుకుంటామని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని చెప్పారు. పదేళ్ల పాలన గాలికి వదిలేసి, ఇప్పుడు ఫామ్‌హౌస్‌లో పడుకున్న వారు కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రేలాపనలు చేస్తున్నారని విమర్శించారు. వికారాబాద్ జిల్లా పెద్దేముల్ మండలం కందనెల్లి సమీపంలో జిపిఆర్ ఫంక్షన్‌లో మంగళవారం స్థానిక ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో తాండూర్, పెద్దేముల్, మున్సిపల్ లకు సంబంధించిన లబ్ధిదారులకు రేషన్ కార్డులు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్ బాబు, స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని ఉద్యోగులు అర్థం చేసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వివరించారని చెప్పారు. అంతేగానీ ఉద్యోగులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. రాష్ట్ర ఉద్యోగుల అవసరాలు తీర్చడంలో ప్రభుత్వం ముందు ఉంటుందని సీఎం చెప్పారని గుర్తు చేశారు. దానిని బీఆర్ఎస్, బీజేపీ నేతలు సిలువలు పలువులు చేసి మాట్లాడుతున్నారన్నారు. రూ. ఏడు లక్షల కోట్ల అప్పు చేసిన గత పాలకులు ఏనాడూ ఉద్యోగులకు మొదటి తారీకున జీతాలు ఇవ్వలేదన్నారు. ఈ ప్రభుత్వం దొరల కోసమో, పాలకుల కోసమో పనిచేసే ప్రభుత్వం కాదని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్య వైద్యానికి ప్రత్యేకంగా నిధులు కేటాయించిందన్నారు.

**పెద్ద ఎత్తున నిధులు కేటాయింపు..**

రానున్న మూడేళ్లలో ఇటు తాండూరును.. అటు తెలంగాణను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. కోటపల్లి ప్రాజెక్ట్ అభివృద్ధి కోసం రూ. 90. 90 కోట్ల నిధులు విడుదల చేశామని గుర్తు చేశారు.పేదల అభ్యున్నతి కోసం ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తోందని గుర్తు చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ తోడ్పాటును సద్వినియోగం చేసుకోవాలని, సొంతింటి కలను సాకారం చేసుకోవాలని మంత్రి అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు ఉచితంగా ఇసుక అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకున్నామని, ఐకేపీ, మెప్మా ద్వారా లక్ష రూపాయల వరకు రుణాలు కూడా అందిస్తున్నారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. పేద కుటుంబాల పిల్లలు చదువుకునే ప్రభుత్వ బడులలో నాణ్యమైన విద్యా బోధన తోపాటు అన్ని మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులను వెచ్చిస్తోందని తెలిపారు. గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ.. పదేళ్లు రాష్ట్రాన్ని పాలించినవారు ప్రజలకు రేషన్ కార్డుల పంపిణీని పట్టించుకోలేదన్నారు. కానీ, రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం కొలువురిన తర్వాత అభివృద్ధితోపాటు సంక్షేమాన్ని పరుగులు పెట్టిస్తున్నదని చెప్పారు. గృహలక్ష్మి పథకం కింద 51 లక్షల మందికి లబ్ధి చేకూరుతుందన్నారు. అప్పుల కుప్పగా మార్చిన గత పాలకుల తీరుతో నేడు కాంగ్రెస్ ప్రభుత్వం వడ్డీ చెల్లించేందుకు ఎన్నో ఇబ్బందులు పడాల్సిన అవసరం వచ్చిందన్నారు. పారిశ్రామిక అభివృద్ధి కోసం ప్రణాళిక సిద్ధం చేశామని, దేశచరిత్రలోనే రూ. 200 కోట్లతో ఇంటిగ్రెటెడ్ పాఠశాలను నిర్మించుకుంటున్నమన్నారు.



# పక్కా లోకల్‌కే టికెట్

- జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ జెండా ఎగురవేస్తాం
- అభ్యర్థులపై సర్వే.. ఎవరు మెరుగ్గా ఉంటే వారికి చాన్స్
- మంత్రి పొన్నం ప్రభాకర్

**హైదరాబాద్, మహా:** ఉప ఎన్నికకు అభ్యర్థులు స్థానిక జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి చెందిన వారే ఉంటారని మంత్రి పొన్నం ప్రభాకర్ చెప్పారు. అభ్యర్థులు ఎవరున్నా అందరూ కలిసి పని చేస్తారని, టికెట్ ఎవరు అనేది పార్టీ నిర్ణయిస్తుందని వెల్లడించారు. జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ నేతలు అజారుద్దీన్, నవీన్ యాదవ్ లతో కలిసి మంత్రి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో మెరుగైన సేవలు అభివృద్ధి కోసం అధికార పార్టీకి గెలిపించాలని కోరారు. ముఖ్యమంత్రి, సహచర మంత్రుల సహకారంతో క్షేత్ర స్థాయిలో పరిశీలిస్తున్నామని, అభివృద్ధి చేస్తున్నామన్నారు. ఆశావహులు అన్ని డివిజన్ లలో తీరుతారని, పాత్ బలోపేతం చేస్తారని తెలిపారు. బయట వారికి టికెట్ ఇవ్వమని, అందరం కలిసి పనిచేస్తామని స్పష్టం చేశారు. జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ జెండా ఎగురవేస్తామని, అభ్యర్థులపై సర్వే జరుగుతుంది.. ఎవరు మెరుగ్గా ఉంటే వారికి అవకాశాలు వస్తాయన్నారు. సికింద్రాబాద్ కంటోన్మెంట్‌లో కాంగ్రెస్ పార్టీ గెలుచుకున్నామని, ఇక్కడ కూడా గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు.

**స్థానిక ప్రజలతో మమేకమై వారికి..**

'స్థానిక ప్రజలతో మమేకమై వారికి.. అందుబాటులో ఉన్నవారికి అవకాశం ఇస్తాం. పార్టీ నేతల సమన్వయం కోసం ఆరుగురు కార్పొరేషన్ చైర్మన్లు ముగ్గురు మంత్రులం మా ప్రభుత్వ కార్యక్రమాలు తీసుకుపోతున్నాం. నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు ఇస్తున్నాం. హైదరాబాద్ నగరానికి సంబంధించి గత ప్రభుత్వం సిటీ అవతల కొల్లూరులో ఇల్లు కట్టినారు. అక్కడకి పోయే పరిస్థితి లేదు. వారి ఉపాధి ఇక్కడ.. వారి నివాసాలు అక్కడ ఉండలేకపోతున్నారు. ప్రభుత్వం వారు నివసించే దగ్గరే ఇల్లు కట్టాలని ప్రణాళికలు వేస్తుంది. రాజకీయాలకు అతీతంగా అర్హతలను బట్టి రేషన్ కార్డులు మంజూరు చేశాం. తెలంగాణ వచ్చిన తర్వాత గత 10 సంవత్సరాలుగా ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదు. ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతుంది. గురుకులాల్లో మెస్ చార్జీలు పెంచాం. గోదావరి ఫేజ్ 2 కింద 15 టీఎంసీల నీళ్లు తెచ్చే ప్రక్రియ కొనసాగుతుంది. హైదరాబాద్ నగరం పెరుగుతుంది. వాటర్ హార్వెస్టింగ్ చేసి అండర్ గ్రౌండ్ వాటర్ పెంచడానికి అవగాహన కల్పిస్తున్నాం. ఆర్టీసీ బస్సులు కూడా ఎలక్ట్రిక్ బస్సులు మారుస్తున్నాం' అని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.




# హైదరాబాద్‌లో ఎకరం రూ.104.74 కోట్లు

## నిర్ణయించిన టీజీఐఐసీ

**హైదరాబాద్, మహా :** హైదరాబాద్ శివారులోని భూములను అమ్మేందుకు తెలంగాణ సర్కార్ సిద్ధమైంది. TGIIC ద్వారా 66ఎకరాలు విక్రయానికి ప్రతిపాదనలను అధికారులు సిద్ధం చేశారు. ఈ నేపథ్యంలో రాయదుర్గంలో ఎకరం భూమి ధర 104.74 కోట్లుగా టీజీఐఐసీ నిర్ధారించింది. హైదరాబాద్ శివారులో భూముల వేలానికి రేవంత్ సర్కార్ సన్నాహాలు చేస్తోంది. టీజీఐఐసి ద్వారా 66 ఎకరాలు విక్రయానికి ప్రతిపాదనలను అధికారులు సిద్ధం చేశారు. రాయదుర్గంలో 4 ప్లాట్లు, ఉస్మాన్‌సాగర్‌లో 46 ఎకరాలు, 13 ప్లాట్లు వేలం వేయాలని తెలంగాణ సర్కార్ నిర్ణయం తీసుకుంది. ఆగస్టు 8వ తేదీ వరకు టెండర్ దాఖలుకు గడువు ఇచ్చింది. అదే రోజు టీజీఐఐసి లో టెక్నికల్ ప్రజెంటేషన్‌తో ఆగస్టు 12 న టెండర్ అవార్డ్ చేయనుంది. రాయదుర్గంలోని 15ఏ/2 ప్లాట్‌కు మార్కెట్ ధర రూ. 71.60 కోట్లుగా నిర్ణయించింది. అలాగే రాయదుర్గంలో మొత్తం 7.67 ఎకరాల భూమి వేలం వేయనుంది. రాయదుర్గంలో ఎకరం భూమి ధర 104.74 కోట్లుగా TGIIC నిర్ధారించింది.

**గతంలో రూ.100 కోట్లు పలికిన భూమి...**

గతంలో కోకాపేట భూముల వేలంతో కోట్లపేటగా మారింది. భూముల వేలంలో ఎకరం రూ.100.75 కోట్ల రికార్డు ధర పలికింది. 2022లో కోకాపేటలో జరిగిన భూముల వేలంలో అత్యధికంగా ఎకరం రూ.60.20 కోట్లకు దక్కించుకున్న రాజపుష్ప రియల్టీ సంస్థే.. 2023లో ఎకరం రూ.100 కోట్లు పెట్టి కొనుగోలు చేసేందుకు ముందుకొచ్చింది. ఎకరాకు రూ.35 కోట్లు కనీస ధరను హెచ్‌ఎండీఏ అధికారులు నిర్ణయించగా.. అధికారుల అంచనాలకు మించి సగటున ఎకరం ధర రూ.73.23 కోట్లు పలికింది. అయితే ఖజానాలో డబ్బు లోటు ఉన్నప్పుడు ప్రభుత్వాలు భూములను వేలం వేస్తాయన్న సంగతి తెలిసిందే.

EDITORIAL సంపాదకీయం

# ఏపీలో కొత్త జిల్లాలు ఫైనల్

## 32 జిల్లాలతో చంద్రబాబు మార్క్

ప్రజల వినతులు.. ఎన్నికల హామీలు.. భవిష్యత్ ప్రణాళికలు

ఏపీ కొత్తరూపు సంతరించుకుంటోంది. కూటమి సర్కారు మంచి ప్రభుత్వంగా ప్రజల మనసులు గెలిచేందుకు జిల్లాలపై ప్రజల వినతులు పరిగణనలోకి తీసుకుంది. భవిష్యత్ ఆంధ్రప్రదేశ్ ప్రగతి ప్రణాళికల నేపథ్యంలో ఏపీకి 32జిల్లాలు ఖరారుచేసినట్లు తెలిసింది. విశ్వసనీయవర్గాల సమాచారం ప్రకారం ఏపీలోని కూటమి సర్కార్ జిల్లాల సరిహద్దుల్ని మార్చడంతో పాటు నియోజకవర్గాలను కూడా వివిధ జిల్లాల్లోకి మార్చేందుకు కసరత్తు పూర్తి చేసింది. దీని ప్రకారం ప్రస్తుతం ఉన్న జిల్లాల్లో ఉన్న పలు నియోజకవర్గాలు ఇతర జిల్లాల్లోకి వెళ్లడంతో పాటు కొత్త జిల్లాలు కూడా ఏర్పాటు కాబోతున్నాయి. మళ్లీ వాటి పరిధిలోకి కొన్ని నియోజకవర్గాలు రాబోతున్నాయి. గతంలో వైసీపీ ప్రభుత్వం పార్లమెంట్ నియోజకవర్గాల్ని జిల్లాలుగా మారుస్తూ చేసిన మార్పును ఇప్పుడు సరిదిద్దబోతున్నారు. ఇందులో భాగంగా రాష్ట్రంలో కొత్తగా మొత్తం 32 జిల్లాలు ఏర్పాటు కాబోతున్నట్లు తెలుస్తోంది. చంద్రబాబు తన అనుభవాన్ని రంగరించి అద్భుతంగా కొత్త జిల్లాలపై కమిటీలకు సూచనలు చేశారు. దీంతో ఏపీ కొత్త రూపుతో పరుగెట్టనుంది.

**- మహా, అమరావతి**



## జిల్లాలు ఇలా..


ఇందులో పలాస, శ్రీకాకుళం, పార్వతీపురం, విజయనగరం, విశాఖపట్నం, అరకు, అనకాపల్లి, కాకినాడ, రాజమండ్రి, అమలాపురం, ఏలూరు, మచిలీపట్నం, అమరావతి, గుంటూరు, బాపట్ల, నరసరావుపేట, మార్కాపురం, ఒంగోలు, నెల్లూరు, గూడూరు, తిరుపతి, చిత్తూరు, మదనపల్లి, హిందూపురం, అనంతపురం, ఆదోని, కర్నూలు, నంద్యాల, కడప, రాజంపేట జిల్లా కేంద్రాలు కాబోతున్నట్లు సమాచారం. పలాస జిల్లాలో ఇచ్చాపురం,, పలాస, టెక్కలి, పాతపట్నం నియోజకవర్గాలు ఉండే అవకాశముంది. అలాగే శ్రీకాకుళం జిల్లాలో శ్రీకాకుళం, ఆముదాలవలస, నరసన్నపేట, టెక్కలి, రాజాం ఉండే అవకాశముంది. పార్వతీపురం జిల్లాలో పార్వతీపురం, కురుపాం, సాలూరు, పాలకొండ నియోజకవర్గాలు వస్తాయి. విజయనగరం జిల్లాలో విజయనగరం, చీపురుపల్లి, గజపతినగరం, నెల్లిమర్ల, ఎస్ కోట, బొబ్బిలి రానున్నాయి. అలాగే విశాఖ జిల్లాలోకి భీమిలి, విశాఖ ఈస్ట్, వెస్ట్, నార్త్, సౌత్, గాజువాక, పెందుర్తి సీట్లు వస్తాయని తెలుస్తోంది. అరకు జిల్లాలో అరకు, పాడేరు, మాడుగుల సీట్లు వస్తాయి. అనకాపల్లిలోకి అనకాపల్లి, చోడవరం, నర్సీపట్నం, యలమంచిలి, పాయకరావుపేట, తుని వస్తాయి. అలాగే కాకినాడ జిల్లాలోకి ప్రత్తిపాడు, పిఠాపురం, జగ్గంపేట, పెద్దాపురం, కాకినాడ సిటీ, రూరల్, రామచంద్రాపురం వస్తాయి. రాజమండ్రి కేంద్రంగా ఉండే జిల్లాలోకి అనపర్తి, రాజానగరం, రంపచోడవరం, రాజమండ్రి సిటీ, రూరల్, కొవ్వూరు, నిడదవోలు రానున్నాయి. అమలాపురం జిల్లాలోకి రాజోలు, అమలాపురం, ముమ్మడివరం, పి. గన్నవరం, మండపేట, కొత్తపేట రానున్నాయి. నరసాపురం జిల్లాలోకి తణుకు, ఆచంట, పాలకొల్లు, నరసాపురం, భీమవరం, ఉండి, తాడేపల్లిగూడెం వస్తాయి. ఏలూరు జిల్లాలోకి గోపాలపురం,పోలవరం, చింతలపూడి, దెండులూరు, ఉంగుటూరు, ఏలూరు వస్తాయని తెలుస్తోంది.

AP STATE NEW DISTRICTS

## అమరావతి కేంద్రంగా..


మచిలీపట్నంలోకి కైకలూరు, గుడివాడ, పెడన, మచిలీపట్నం, అవనిగడ్డ, పామర్రు సీట్లు వస్తాయని తెలుస్తోంది. విజయవాడ జిల్లాలోకి తిరువూరు, నూజివీడు, గన్నవరం, పెనమలూరు, విజయవాడ ఈస్ట్, విజయవాడ వెస్ట్, విజయవాడ సెంట్రల్, మైలవరం రానున్నాయి. అలాగే అమరావతి జిల్లా పరిధిలోకి పెదకూరపాడు, తాడికొండ, మంగళగిరి, జగ్గయ్యపేట, నందిగామ రానున్నాయి. గుంటూరు జిల్లా పరిధిలోకి తెనాలి, ప్రత్తిపాడు, గుంటూరు ఈస్ట్, వెస్ట్, పొన్నూరు వస్తాయి. బాపట్ల పరిధిలోకి రేపల్లె, వేమూరు, బాపట్ల, చీరాల, పర్చూరు రానున్నాయి. నరసరావుపేట పరిధిలోకి చిలకలూరిపేట, నరసరావు పేట, సత్తెనపల్లి, గురజాల, మాచర్ల, వినుకొండ సీట్లు వస్తాయి. మార్కాపురం పరిధిలోకి ఎర్రగొండపాలెం, మార్కాపురం, గిద్దలూరు, కనిగిరి, దర్శి వస్తాయి. ఒంగోలు పరిధిలోకి అద్దంకి, సంతనూతలపాడు, ఒంగోలు, కొండెపి, కందుకూరు సీట్లు వస్తాయని తెలుస్తోంది. నెల్లూరు పరిధిలోకి కావలి, కోవూరు, నెల్లూరు సిటీ, రూరల్, ఆత్మకూరు, ఉదయగిరి వస్తాయని తెలుస్తోంది. గూడూరు జిల్లా పరిధిలోకి సర్వేపల్లి, వెంకటగిరి, గూడూరు, సూళ్లూరుపేట సీట్లు వస్తాయి. తిరుపతి జిల్లా పరిధిలోకి శ్రీకాళహస్తి, సత్యవేడు, నగరి, తిరుపతి, చంద్రగిరి వస్తాయి. చిత్తూరు జిల్లా పరిధిలోకి పూతలపట్టు, చిత్తూరు, గంగాధర నెల్లూరు, పలమనేరు, కుప్పం వస్తాయి. మదనపల్లె జిల్లా పరిధిలోకి పీలేరు, పుంగనూరు, మదనపల్లె, తంబళ్లపల్లె వస్తాయి. హిందూపురం పరిధిలోకి కదిరి, ధర్మవరం, పెనుకొండ, మడకశిర, హిందూపురం వస్తాయి. అనంతపురం పరిధిలోకి రాయదుర్గం, కళ్యాణదుర్గం, గుంతకల్లు, ఉరవకొండ, అనంతపురం, రాప్తాడు, శింగనమల, తాడిపత్రి వస్తాయి. ఆదోని జిల్లా పరిధిలోకి పత్తికొండ, ఆలూరు, ఆదోని, ఎమ్మిగనూరు, మంత్రాలయం వస్తాయి. కర్నూలు జిల్లా పరిధిలోకి నంది కొట్కూరు, కర్నూలు, డోన్, కోడుమూరు వస్తాయి. నంద్యాల పరిధిలోకి శ్రీశైలం, నంద్యాల, ఆళ్లగడ్డ, బనగానపల్లె, పాణ్యం వస్తాయి. కడప జిల్లా పరిధిలోకి జమ్మలమడుగు, ప్రొద్దుటూరు, మైదుకూరు, కమలాపురం, పులివెందుల, కడప వస్తాయి. రాజంపేట జిల్లా పరిధిలోకి బద్వేలు, రాజంపేట, రైల్వేకోడూరు, రాయచోటి రానున్నాయి. ప్రభుత్వం దీనిపై అధికారిక ప్రకటన చేయాల్సి ఉంది. ఆగస్టులో కొత్త జిల్లాలపై చంద్రబాబు తేల్చేయనున్నట్లు సమాచారం.






రచనలకు ఆహ్వానం
ప్రతీరోజు ప్రచురితమయ్యే ఎడిట్ పేజీకి దేశ, రాష్ట్ర రాజకీయాలు, అంతర్జాతీయ పరిణామాలు, ప్రభుత్వాల తీరుతెన్నులు, వివిధ రంగాలపై విశ్లేషణలు, వ్యాసాలు, తాజా అంశాలపై అభిప్రాయాలు పంపండి.
మీ రచనలు పంపాల్సిన చిరునామా:
mahaapatrika@gmail.com
whatsapp- 74369 39999

# ప్రజల ఆకాంక్షలు గుర్తిస్తేనే మనుగడ



ప్రజల ఆకాంక్షలను గౌరవించి, ప్రజాస్వామ్య విలువలకు కట్టుబడి పని చేస్తేనే ఏ పార్టీ అయినా దీర్ఘకాలం మనుగడ సాగించగలదు. దేశంలోని ఇతర రాజకీయ పార్టీలకు కూడా కేసీఆర్ అనుభవాలు ఓ గుణపాఠం. తెలంగాణ రాష్ట్ర సాధకుడుగా, తొలి ముఖ్యమంత్రిగా కేసీఆర్, 2014 నుండి 2023 వరకు రాష్ట్ర రాజకీయాలపై సంపూర్ణ పట్టు సాధించారు. అయితే, కాలక్రమేణా, కొన్ని నిర్ణయాలు, విధానాలు, అలాగే కేసీఆర్ కుటుంబ పాలన, ప్రతిపక్షాలను నిర్వీర్యం చేయడం కోసం "ఆపరేషన్ ఆకర్ష్" పేరుతో ఇతర పార్టీల ఎమ్మెల్యేలను తమలోకి చేర్చుకోవడం, ఫిరాయింపులకు ప్రోత్సాహం, ఫోన్ ట్యాపింగ్, అవినీతి ఆరోపణలు, ప్రతిపక్ష నాయకులపై కేసులు బనాయించడం వంటివి టీఆర్ఎస్ పాలనలో తీవ్ర విమర్శలకు దారితీశాయి. 2014లో తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పుడు, మిగులు బడ్జెట్‌తో, పటిష్టమైన ఆర్థిక వనరులు కలిగి ఉంది. అయితే, ఈ మిగులు బడ్జెట్ పరిస్థితి దీర్ఘకాలం కొనసాగలేదు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రభుత్వాలు చేపట్టిన అనేక కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు, భారీ ప్రాజెక్టుల నిర్మాణంలో అవలంబించిన విధానాలు అప్పుల భారాన్ని అమాంతం పెంచాయి. తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పుడు మిగులు బడ్జెట్‌గా ఉన్నది. మిగులు బడ్జెట్ నుండి రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశారు. ఉద్యమ పార్టీగా ప్రజల్లో పట్టు సాధించిన టీఆర్ఎస్, పదేళ్ల పాలన తర్వాత ఎదురైన ఈ ప్రజా వ్యతిరేకతతో 2023 అసెంబ్లీ ఎన్నికల్లో ఘోర పరాజయాన్ని చవిచూసింది. ఇది టీఆర్ఎస్ అధినాయకత్వంతో పాటు శ్రేణులను కూడా ఆశ్చర్యపరిచింది. దాదాపు పదేళ్ల పాటు అధికారంలో ఉండటం, ఎలాంటి సవాళ్లు లేకుండా పాలించడం అలవాటు పడిన వారికి, ప్రతిపక్ష హోదా జీర్ణించుకోలేని విధంగా మారింది. మొత్తంగా, 2023 ఎన్నికల తర్వాత తెలంగాణ రాజకీయాలు కొత్త మలుపు తీసుకున్నాయి. అధికార మార్పిడి కేవలం పాలనకే పరిమితం కాకుండా, రాజకీయ పార్టీల మధ్య మాటల యుద్ధాలు, ఆరోపణలు, ప్రత్యారోపణలకు దారితీస్తోంది. ఈ నేపథ్యంలో, అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వంపై, ముఖ్యంగా బడుగు, బలహీన వర్గాల నుండి వచ్చిన ప్రజాప్రతినిధులు, మంత్రులపై టీఆర్ఎస్ నాయకులు రాజకీయ బురద చల్లే పనిలో పడ్డారు. కొత్త ప్రభుత్వంలోని మంత్రులు, ఎమ్మెల్యేలపై నిరాధారమైన ఆరోపణలు, వ్యక్తిగత విమర్శలు, కులపరమైన ఆరోపణలతో అప్రతిష్టపాలు చేయడానికి విశ్వ ప్రయత్నాలు చేశారు. ముఖ్యంగా దళిత, బీసీ, మైనారిటీ వర్గాలకు చెందిన ప్రజాప్రతినిధులను టార్గెట్ చేయడం ద్వారా, వారి ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీయాలని, తద్వారా కొత్త ప్రభుత్వాన్ని బలహీనపరచాలనే ఉద్దేశంతో విదేశాల నుంచి బీఆర్ఎస్ సోషల్ మీడియా కార్యకలాపాలను నిర్వహించడంతో పాటు, స్థానికంగా కొన్ని యూట్యూబ్ ఛానెల్స్‌లో పెట్టుబడులు పెట్టి, ప్రభుత్వంపై, ముఖ్యంగా బలహీన వర్గాల మంత్రులు, ఎమ్మెల్యేలపై విష ప్రచారం చేయడం మొదలు పెట్టారు. ప్రజాస్వామ్యం సజీవంగా ఉండాలంటే, ఒక బలమైన, నిర్మాణాత్మకమైన ప్రతిపక్షం తప్పనిసరి. ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షం అనేది కేవలం అధికార పక్షాన్ని వ్యతిరేకించడం మాత్రమే కాదు. అది ప్రజల గొంతుకగా మారాలి. ప్రజల సమస్యలను తమ ప్రధాన ఎజెండాగా స్వీకరించి, వాటి పరిష్కారం కోసం నిరంతరం కృషి చేసినప్పుడే ప్రతిపక్షం తన నిజమైన ప్రాముఖ్యతను నిలబెట్టుకుంటుంది. అలా కాకుండా ఓటమిని అంగీకరించలేకపోవడం, ప్రతిపక్ష పాత్రను నిర్మాణాత్మకంగా నిర్వహించకపోవడం. ఎన్నికల ఓటమిని అంగీకరించకుండా, నిరంతరం అధికార పక్షంపై వ్యక్తిగత విమర్శలు, నిరాధార ఆరోపణలు చేయడం. ఓటమిని విశ్లేషించుకుని, తమ లోపాలను సరిదిద్దుకోకుండా అదే పంథాలో వెళితే ప్రజల మద్దతు లభించడం కష్టం. ప్రజాస్వామ్యానికి బలమైన, బాధ్యతాయుతమైన ప్రతిపక్షం అత్యవసరం. ఓటమిని అంగీకరించి, ఆత్మ విమర్శ చేసుకుంటూ, ప్రజల సమస్యలను తమ ప్రధాన కర్తవ్యంగా స్వీకరించి, వాటి పరిష్కారం కోసం నిరంతరం కృషి చేసినప్పుడే ప్రతిపక్షం తన గౌరవాన్ని, ప్రభావాన్ని తిరిగి పొందగలదు. ఇది లేకపోతే, ప్రజాస్వామ్యం బలహీనపడి, ఏకఛత్రాధిపత్య ధోరణులు పెరిగే ప్రమాదం ఉంటుంది. ప్రజాస్వామ్యంలో, అధికారంలో ఉన్నవారు తమ అధికారాన్ని దుర్వినియోగం చేసి, ఏకఛత్రాధిపత్య ధోరణులను ప్రదర్శిస్తే, ప్రజలు సరైన సమయంలో తమ శక్తిని చూపిస్తారు. 2023 తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు ఈ సూత్రాన్ని రుజువు చేసింది. ఇది కేసీఆర్, బీఆర్ఎస్‌లకే కాకుండా, దేశంలోని ఇతర రాజకీయ పార్టీలకు కూడా ఒక ముఖ్యమైన గుణపాఠం. ప్రజల ఆకాంక్షలను గౌరవించి, ప్రజాస్వామ్య విలువలకు కట్టుబడి పని చేస్తేనే ఏ పార్టీ అయినా దీర్ఘకాలం మనుగడ సాగించగలదు.



- పాతులోతు పాండు నాయక్
9885333196

## వెంకటేశ్వర స్వామి చెంతకు పాదయాత్ర



నీలం మధు ముదిరాజ్

**పటాన్ చేరు మహా:** పటాన్ చేరు నియోజకవర్గం పటాన్ చెరు పట్టణం మహంకాళి ఆలయం నుండి తిరుమల తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామి వద్దకు సీసాల రాజు ఆధ్వర్యంలో చేపట్టిన 21వ మహాపాదయాత్రలో మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన సీసాల రాజు వారి మిత్రబృందాన్ని ఘనంగా సత్కరించి పాదయాత్ర దిగ్విజయంగా పూర్తి చేయాలని ఆకాంక్షించి కాసేపు వారి వెంట నడిచారు. ప్రతి ఏడాది దైవచింతనతో చేపట్టే పాదయాత్ర మంచి పరిణామం అని నీలం మధు ముదిరాజ్ అన్నారు. స్వామివారి కృపాకటాక్షాలతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



నూతన రేషన్ కార్డులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

**పటాన్ చెరు మహా:** పటాన్ చేరు నియోజకవర్గం పటాన్ చేరు డివిజన్ పరిధిలోని ఎంపీడీవో కార్యాలయం సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నియోజకవర్గ పరిధిలోని వివిధ గ్రామాలు, పట్టణాలు, డివిజన్లకు సంబంధించిన లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులు పంపిణీ చేసిన పటాన్ చేరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి . పటాన్ చేరు నియోజకవర్గ వ్యాప్తంగా 2096 మంది లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులు మంజూరయ్యాయని తెలిపారు. నూతన రేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియ నిరంతరాయంగా కొనసాగుతుందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## మహిళల కిక్ బాక్సింగ్ పోటీలో సిల్వర్ మెడల్స్ సాధించిన ఇద్దరు క్రీడాకారులు



**రాజేంద్రనగర్, మహా :** రాష్ట్రస్థాయి అమ్మాయిల కిక్ బాక్సింగ్ పోటీలో భవ్య 28, వెయిట్ కేటగిరి, భవిక 18, కేటగిరిలో సిల్వర్ మెడల్స్ సాధించారు. కేలో ఇండియా లో భాగంగా అస్మిత కిక్ బాక్సింగ్ లీక్ రాష్ట్రస్థాయి మహిళ కిక్ బాక్సింగ్ పోటీలు 7, నుండి 9, సంవత్సరాల వయసుగల అమ్మాయిలకు ఎల్బీ స్టేడియంలో నిర్వహించారు. ఈ పోటీలో రంగారెడ్డి జిల్లా కిక్ బాక్సింగ్ అసోసియేషన్ రాజేంద్రనగర్ కాటేదాన్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ దేవికా కిక్ బాక్సింగ్ అకాడమీ మాస్టర్ నర్సింగ్ రావు నేతృత్వంలో 7 నుంచి 9 సంవత్సరాల వయసుగల అమ్మాయిల పోటీల్లో భవ్య భావిక సిల్వర్ మెడల్స్ సాధించారు. తెలంగాణ కిక్ బాక్సింగ్ అసోసియేషన్ అధ్యక్షులు రామాంజనేయులు, ప్రధాన కార్యదర్శి మహిపాల్, జిల్లా సెక్రెటరీ నర్సింగరావు సిల్వర్ మెడల్స్ సాధించిన భవ్య భావికలను అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని పథకాలను సాధించి రాష్ట్ర ప్రతిష్టను పెంచాలన్నారు.

**పిల్లల తల్లిదండ్రులు...**

కాటేదాన్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ మైదానంలో మా పిల్లలు కిక్ బాక్సింగ్ ఇష్టంతో నేర్చుకుంటున్నారు. ప్రభుత్వం నేర్చుకుంటున్న పిల్లలకు గదిని కేటాయించి మౌలిక వసతులు ఏర్పాటు చేయాలన్నారు. ఇష్టంతో చాలామంది ఏడు సంవత్సరాల నుంచి 22 సంవత్సరాల వరకు పిల్లలు దేవిక కిక్ బాక్సింగ్ అకాడమీ ని కాటేదాన్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ లో నర్సింగ్ రావు మాస్టారు ఏర్పాటు చేశారు. వారికి ప్రభుత్వం తగిన గుర్తింపు ఇచ్చి మౌలిక సదుపాయాలు కల్పించాలని తల్లిదండ్రులు కోరారు.



## 755 గ్రాముల నల్ల మందు స్వాధీనం చేసుకున్న ఎక్సైజ్ పోలీసులు

వ్యక్తి అరెస్టు.. మొబైల్, బైక్స్ స్వాధీనం

**రాజేంద్రనగర్, మహా ;** అత్తాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో నల్ల మందు విక్రయిస్తున్న రాజస్థాన్ కు చెందిన దినేష్ అనే వ్యక్తిని శంషాబాద్ ఎక్సైజ్ పోలీసులు మంగళవారం అదుపులోకి తీసుకొన్నారు. రాజేంద్రనగర్ సర్కిల్ అత్తాపూర్ పోలీస్ స్టేషన్ పరిధి పాండురంగ నగర్ లో నివాసముండే దినేష్ వ్యక్తి దుకాణంనుండి 755 గ్రాముల నల్ల మందును ఎక్సైజ్ పోలీసులు స్వాధీనం చేసుకు న్నారు. 50 గ్రాముల ప్యాకెట్లు ద్వారా 20వేల రూపాయలకు విక్రయించేవాడు. ఎక్సైజ్ పోలీసులు అతని వద్ద నుంచి 75 గ్రాముల నల్ల మందులు స్వాధీనం చేసుకున్నారు. దాని విలువ 3.5 లక్షల విలువ ఉంటుందని అంచనా. ఒక మొబైల్ ఫోన్ ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్న ఎక్సైజ్ పోలీసులు. ఆపరేషన్ విజయవంతంగా పూర్తి చేసిన తమ సిబ్బందిని అభినందించారు.

# విద్యార్థులు శ్రద్ధతో విద్యను నేర్చుకోవాలి

- మన ఎదుగుదలకు విద్యదే ప్రముఖ పాత్ర
- విద్యార్థులకు కృషి ఫౌండేషన్ అండగా ఉంటుంది
- అదనపు గదులను ప్రారంభించిన మాజీ క్రికెటర్ కపిల్ దేవ్



**రాజేంద్రనగర్ మహా ;** శంషాబాద్ మండలం ముచింతల్ గ్రామంలోని జూపల్లి బాలమ్మ మెమోరియల్ మండల పరిషత్ హై స్కూల్ మైల్ స్టోన్ సెలబ్రేషన్స్ కార్యక్రమానికి భారత మాజీ క్రికెటర్ కపిల్ దేవ్, ఆర్టిసి ఎండి సజ్జనార్, సైంటిస్ట్ సతీష్ రెడ్డి, జిల్లా విద్యాధికారి శసిందర్రావు, మై హోమ్ గ్రూపు వైస్ చైర్మన్ జగపతిరావుతో కలిసి అదనపు గదులను మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కపిల్ దేవ్ మాట్లాడుతూ పాఠశాలలో విద్యాభ్యాసం చేసే విద్యార్థులు కేవలం మాతృభాష నే కాకుండా అంతర్జాతీయంగా ఉండే అన్ని భాషలు నేర్చుకోవడానికి ప్రయత్నించాలన్నారు. విద్యార్థులు అన్ని భాషల్లో ప్రావీణ్యం ఉంటే ప్రపంచ స్థాయిలో జరిగే ఎలాంటి పోటీలోనైనా సునాయాసంగా విజయం సాధించవచ్చునన్నారు. ఈ పాఠశాలలో విద్యాభ్యాసం చేసే విద్యార్థులకు క్రీడలో ప్రావీణ్యం పొందే విద్యార్థులకు తాను ఆర్థికంగా సహాయం అందించడానికి ఖుషి ఫౌండేషన్ ఎల్లప్పుడూ ముందుంటుందని తెలిపారు. ఈ పాఠశాలను ప్రారంభించడానికి గత సంవత్సరం ముచింతలకు వచ్చినప్పుడు ఈ పాఠశాలలో ఎంతమంది విద్యార్థులు అడ్మిషన్ తీసుకుంటారో అనుకున్నాను. కానీ ఇప్పుడు చూస్తే 800 మంది పై గా విద్యార్థులు ఒకేరోజు అడ్మిషన్ తీసుకుని పాఠశాలలో చేరడం తనకు చాలా చాలా సంతోషం కలిగించింది అన్నారు. తన కృషి ఫౌండేషన్ తో పాటు జూపల్లి కుటుంబానికి చెందిన మై హోమ్స్ ఫౌండేషన్ ముందుకు వచ్చి ఈ పాఠశాల ఏర్పాటుకు సహకరించారు. విద్యార్థులను అన్ని రకాలుగా ప్రోత్సహిస్తూ విద్యను అందరికీ అందించాలని ఉద్దేశంతో విద్యార్థులకు అదనపు గదులకు రూపకల్పన చేసిన మై హోమ్ అధినేత జూపల్లి జగపతిరావు 20 రోజుల కాలవ వీధిలోని అదనపు గదులు నిర్మించి విద్యార్థులకు అందించారని కొనియాడారు. దేశం అన్ని రంగాల్లో ముందుకు వెళ్లడానికి విద్య ఎంతో అవసరమన్నారు. తన పూర్తి సహకారం అందించి విద్యా ప్రాప్తి ఎక్కువగా జరిగేటట్లు తోడ్పడాలని ఆయన కోరారు. ఈ పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయులు ఇతర సిబ్బంది ఎల్లవేళలా కృషి చేస్తూ విద్యార్థుల ఉత్తీర్ణత శాతం పూర్తిస్థాయిలో ఉండేటట్టు చూడాలన్నారు. అనంతరం తెలంగాణ ఆర్టీసీ ఎండీ సజ్జనార్ మాట్లాడుతూ మై హోమ్ గ్రూప్ ఖుషిఫౌండేషన్ తో కలిసి ముచ్చింతల గ్రామంలో ఇంత మంచి పాఠశాలను ఏర్పాటు చేయడం చాలా ప్రశంసనీయమన్నారు. పెద్ద ఎత్తున ఒక ఎడ్యుకేషన్ హబ్ ఏర్పాటుచేసిన మై హోమ్ అధినేత రామేశ్వరావుని ఆయన సోదరుడు జగపతిరావు తో పాటు ఖుషి ఫౌండేషన్ చైర్మన్ భారత మాజీ కెప్టెన్ కపిల్ దేవ్ ల కృషి అనిరత సాధ్యమని కొనియాడారు. ఈ పాఠశాలలో సౌకర్యాలు కల్పించడానికి ప్రభుత్వం తరపున కృషిచేసిన డీఈవో, ఎంఈఓ లను ప్రశంసించారు.

ఇలాంటి పాఠశాల ముచింతల గ్రామంలో ఏర్పాటు చేయడం ఈ పాఠశాలలో ఉండే సౌకర్యాలను చూసి శంషాబాద్ మండలంలోని గ్రామాలలో విద్యార్థులు పెద్ద సంఖ్యలో ఈ పాఠశాలలో చదువుకోవడానికి చేరడం ఎంతో గర్వించదగ్గ విషయం అన్నారు. డిఆర్డీఏ సైంటిస్ట్ సతీష్ రెడ్డి ఈ పాఠశాల విద్యార్థులకు పూర్తి సహాయ సహకారాలు అందిస్తానన్నారు. విద్యార్థులకు రక్షణ రంగంలో ఇక్కడ తయారయ్యే యుద్ధ సామాగ్రి కోసం వివరిస్తూ డి ఆర్ డి ఎ ఏర్పాటు లో మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం తయారు చేయించిన యుద్ధ పరికరాలను తీసుకొని భారత సైనికులు ఇటీవల జరిగిన పాకిస్తాన్ తో సింధూర్ యుద్ధంలో విజయం సాధించిన తీరును విద్యార్థులకు వివరించారు. వీరందరి ఆదర్శాలను నెరవేర్చడానికి పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు పట్టుదలతో విద్యాభ్యాసం చేసి ఈ పాఠశాలను జిల్లాలోని ఆదర్శ పాఠశాలగా చేయాలని ఆయన కోరారు. ముచింతల గ్రామానికి ఆర్టీసీ బస్సులు ప్రత్యేకంగా ఏర్పాటు చేసి విద్యార్థులు పాఠశాలకు రాకపోకలకు ఆర్టీసీ సహకరిస్తుందన్నారు. ఈ కార్యక్రమానికి వచ్చిన కపిల్ దేవ్ సజ్జనార్ తో పాటు ఇతర ప్రముఖులు పాఠశాలలో చదువుతున్న విద్యార్థులను కనీసం ఇద్దరు ముగ్గురు చొప్పున దత్తతకు తీసుకొని వారి విద్యాభ్యాసానికి అయ్యే ఖర్చులను స్కాలర్షిప్ చేయాలని ఆయన కోరారు.

# భూస్వాముల కోరలు పీకింది ఎర్రజెండా...

సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ

**కోర్టులన్నీ పేద ప్రజల వైపే నిలబడ్డాయి**
**35 సంవత్సరాల పోరాటం ఫలించింది**
**పొలం దున్ని విత్తనాలు నాటారు**



**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి మహా:** కప్పపహాడ్ గ్రామంలో పేదల సాగు చేసుకుంటున్న మిగులు భూమిని ప్రజలకు పంచాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ డిమాండ్ చేశారు. మంగళవారం భూమిని సాగు చేసుకుంటున్న రైతులను సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ సందర్శించి, ట్రాక్టర్ తో దున్ని మక్కా పంట విత్తనాలు నాటడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ మాట్లాడుతూ. ఇబ్రహీంపట్నం మండలం, కప్పపహాడ్ గ్రామంలో గత 35 సంవత్సరాలుగా కాస్తులో ఉండి సాగు చేసుకుంటున్న పేద ప్రజలు వందలాదిగా కదిలి వచ్చారు. దాంతో కప్పాడులోని మిగులు భూముల్లో ఎర్రసైన్యం కవాతు తొక్కింది. హక్కులు కల్పించే వరకు పోరాటాన్ని కొనసాగించాలని పిలుపునిచ్చింది. రాష్ట్ర జిల్లా నాయకత్వం కప్పాడు భూ పోరాటానికి మద్దతు పలికింది. వందల ఎకరాలు భూములు బినామీల పేరుతో కాజేయాలనుకుంటున్న భూస్వామి కోరలు పీకింది ఎర్రజెండా అన్నారు. ఎర్రజెండా నాయకత్వంలో పేదలు భూముల్లో గర్జించారని, కోర్టులు పేదల పక్షమే తీర్పునిచ్చాయని గుర్తు చేశారు. అడుగడుగునా కోర్టు తీర్పులను సైతం అడ్డుకునేందుకు భూస్వామి బుచ్చిరెడ్డి చేసిన విశ్వప్రయత్నాలను ఎర్రజెండా తిప్పి కొట్టిందన్నారు. చివరకు అన్ని న్యాయస్థానాల్లోనూ పేదలకే న్యాయం జరిగిందన్నారు. ఈ భూములు పేదలకే దక్కుతాయని, రాష్ట్ర ప్రభుత్వం హక్కులు కల్పించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ గైరాన్, సీలింగ్, భూములను భూభాకాసురులు కాజేయాలని చూస్తున్నారని అన్నారు. ఇండ్ల స్థలాలను వదలడం లేదని మండిపడ్డారు. విలువైన భూములపై కన్నేసిన భూస్వామ్య పెట్టుబడిదారులకు ఎర్రజెండా అడ్డుకట్ట వేస్తుందని తెలిపారు. ఎర్రజెండా నాయకత్వంలో భూ పోరాటాలు కొనసాగిస్తామని పిలుపునిచ్చారు. అందుకు రైతాంగం కదలి రావాలని తెలిపారు. కప్పాడు భూములు సాగు చేసుకుంటున్న రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలు వచ్చేవరకు విశ్రమించేది లేదని తెలిపారు.



## ట్రాఫిక్ సమస్యను పరిష్కరిస్తాం

ట్రాఫిక్ డీసీపీ సాయి మనోహర్

**రాజేంద్రనగర్ మహా ;** రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ట్రాఫిక్ డిసిపి, సాయి మనోహర్, రాజేంద్రనగర్ ట్రాఫిక్ ఏసిపి బాలాజీ, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రాజు, ఆర్టీసీ అధికారులు, జిహెచ్ఎంసి అధికారులు, విద్యుత్ అధికారులు ఏఈ మంగళవారం ఆరంగర్ చౌరస్తలోని ఫ్రీ లెఫ్ట్ గురించి పోలీస్ స్టేషన్ ఎదురుగా ఉన్న , కరెంటు ట్రాన్స్ఫార్మర్ రోడ్డు మధ్యలో ఉన్నందున దానిని మార్చే విషయంపై మరియు బృందావన్ హోటల్ ఫ్రీ లెఫ్ట్ గురించి ట్రాఫిక్ సమస్యలపై అధికారులతో చర్చించారు. ట్రాఫిక్ సిగ్నల్స్ పనిచేసే విధానాన్ని అధికారులతో కలిసి డిసిపి సాయి మనోహర్ పరిశీలించారు. ట్రాఫిక్ సమస్యలపై ఇతర శాఖల అధికారులతో చర్చించి ట్రాఫిక్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతామన్నారు.

## కేంద్రీయ విద్యాలయాల వల్ల అపార జ్ఞానం పెంపొందుతుంది

మాతృభాషతోపాటు ఆంగ్లం, హిందీ భాషలు విద్యార్థులకు అందుతుంది
మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల, మహా :** నవోదయ కేంద్రీయ విద్యాలయాల వల్ల అపార జ్ఞానం, క్రమశిక్షణతో కూడిన విద్య పెంపొందుతుందని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని హాజీపూర్ మండలం గుడిపేట గ్రామంలో నూతనంగా నిర్మించిన కేంద్రీయ విద్యాలయం నూతన భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్రీయ విద్యాలయాలలో వివిధ ప్రాంతాలు, భాషలు, భిన్నమైన సంస్కృతులు సాంప్రదాయాల నుండి వచ్చిన విద్యార్థులు ఒకే వేదికగా విద్య అభ్యసించడం వల్ల మాతృభాషతోపాటు ఆంగ్లం, హిందీ భాషలు విద్యార్థులకు అలవర్చుతాయని అన్నారు. కేంద్రీయ విద్యాలయాలలో విద్య అభ్యసించిన వారు ఉన్నత విద్య అనంతరం జాబ్ మార్కెట్ లో రాణించేందుకు అవసరమైన జ్ఞానాన్ని సంపాదించుకుంటారని పేర్కొన్నారు. ఏకాగ్రతతో ఇష్టపడి, కష్టపడే వారు విజయం సాధిస్తారని పేర్కొన్నారు. విద్యార్థులు విద్యతో పాటు క్రీడలు, కళలు ఇతర ఆసక్తి ఉన్న రంగాలలో రాణించాలని, సమాజాన్ని పూర్తిగా తెలుసుకోవాలని సూచించారు. అంతేకాకుండా సోషల్ స్కిల్స్, తల్లిదండ్రులు, వృద్ధులు, దివ్యాంగులు, గర్భిణులు, పిల్లలతో ప్రవర్తించే విధానంలో తమ సత్ప్రవర్తన, సామాజిక బాధ్యతలలో మెలకువను నేర్చుకోవాలని అన్నారు. అనంతరం విద్యాలయం ఆవరణలో వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు.



## భక్తిశ్రద్ధలతో నాగుల పంచమి వేడుకలు...

**తలమడుగు మహా:** మండల వ్యాప్తంగా నాగుల పంచమి వేడుకలు గ్రామంలో గాని ఆయలం దగ్గర గాని ఆ చుట్టుపక్కల పోలాలల్లో ఉన్న పుట్ట చూట్టు ప్రత్యేక పూజలు చేస్తూ భక్తులంతా నాగుల పంచమి వేడుకలు జరుపుకున్నారు. శ్రావణ మాసంలో భక్తిశ్రద్ధలతో నెలరోజుల పాటు నిష్ఠతో ప్రజలు వారి వారి దేవుళ్లకు ప్రత్యేక పూజలు చేస్తూ ఉంటారు. అందులో భాగంగా నే నాగుల పంచమి రోజు ఎవరి జాతకంలోనైనా కాలసర్ప దోషం ఉంటే ఈ రోజు నాగమ్మకు పుట్టలో పాలు పోసి నిష్టతో ఈ పూజలు చేయడం వల్ల రాహుకేతుల చెడు ప్రభావం పడకుండా కర్ణ కటాక్షాలు ఉంటాయని మనకున్న దోషాలన్నీ పోయి మంచి రోజులు వస్తాయని కుటుంబమంతా సుఖ సంతోషాలతో జీవనం సాగుతుందని ప్రజలు నమ్ముతారు.

## ఈ రోడ్డు వల్ల నిత్యం ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు

ఎం సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పసలేటి వెంకటేష్



**మంచిర్యాల, మహా :** బెల్లంపల్లి పట్టణం మున్సిపాలిటీ లోని ప్రధాన రహదారి పరిస్థితి వల్ల నిత్యం ప్రజలు, వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారని మంచిర్యాల జిల్లా ఎం సిపిఐ సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్ అన్నారు. మంగళవారం ఆ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బెల్లంపల్లి సింగరేణి ఏరియా ఆసుపత్రి నుండి ఆర్టీసీ కొత్త బస్టాండ్ వరకు రోడ్డు గుంతల భయంగా మారిందని అన్నారు. ప్రతి సంవత్సరం వర్షాకాలంలో పట్టణంలోని అన్ని రోడ్ల పరిస్థితి దయనీయంగా మారిందని ఆరోపించారు. రోడ్ల మరమ్మతుకు తాత్కాలిక పరిష్కారాలు కాకుండా శాశ్వత పరిష్కారాలు చూపాలని ఆయన కోరారు. రోడ్డు హీనస్థితి వల్ల ద్విచక్ర వాహనదారులు ప్రమాదానికి గురై కాళ్లు, చేతులు విరిగే ప్రమాదం ఉందని వెల్లడించారు. ఇట్టి విషయంలో బెల్లంపల్లి ఎమ్మెల్యే చొరవ చూపి వీలైనంత త్వరగా శాశ్వత రోడ్డుకు నిధులు కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. లేనిపక్షంలో తమ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో బెల్లంపల్లి పట్టణ కార్యదర్శి ఆరేపల్లి రమేష్, మండల కార్యదర్శి ఆరేపల్లి సతీష్, తొగరి రాహుల్ పాల్గొన్నారు.

## న్యాయం చేయాలని గెస్ట్ లెక్చరర్ల ధర్నా



**ఆదిలాబాద్, మహా:** సంవత్సర కాలం విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం ఎనలేని కృషి చేశామని, తమకు న్యాయం చేయాలని గెస్ట్ లెక్చరర్లు కోరారు. మంగళవారం పట్టణంలోని బట్టిసావర్గం రోడ్డులో గల బాలికల తెలంగాణ సాంఘిక సంక్షేమ శాఖ డిగ్రీ కళాశాల ఎదుట ఆందోళన వ్యక్తం చేశారు. అయితే గెస్ట్ లెక్చరర్ల స్థానంలో నెట్, పీజీ చేసిన వారిని తీసుకోవాలని జీవో వచ్చింది. దీంతో గెస్ట్ లెక్చరర్లు కలెక్టర్ ను కలిసి వారి సమస్యను విన్నవించారు. డెమో నిర్వహించాలన్న కలెక్టర్ సూచనల మేరకు శిక్షణ కలెక్టర్ సలోని చాబ్ర కళాశాలకు చేరుకున్నారు. ఈ సందర్భంగా డెమోను బహిష్కరించిన గెస్ట్ లెక్చరర్లు తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. తమనే రెన్యూవల్ చేస్తారనే నమ్మకంతో కష్టపడి పని చేసి మంచి ఉత్తీర్ణత సాధించమని పేర్కొన్నారు. కానీ ఇప్పుడు కొత్తగా నెట్, పీజీ చేసిన వారినే తీసుకుంటామని చెప్పడం సరికాదన్నారు. తమకు న్యాయం చేసే వరకు పోరాడుతామని పేర్కొన్నారు.

## ప్రకృతి వ్యవసాయంతో రైతులకు లాభాలు

జిల్లా వ్యవసాయ అధికారి డి.ఉష.. ఫార్మా రిజిస్ట్రీతో రైతులకు మేలు
యూరియాను రైతులు మోతాదులో వాడాలి



**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి మహా:** ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని గోదాములను, పంటలను జిల్లా వ్యవసాయ అధికారి పరిశీలించారు. అనంతరం మండల పరిధిలోని ఎరువుల గోదాములలో తనిఖీలు నిర్వహించారు. మంగళవారం మండలంలోని దండుమైలారం, ముక్కునూరు, పోల్కంపల్లి, ఉప్పరిగూడలోని ఎరువుల గోదాములను, రైతులు వేసిన పంటలను జిల్లా వ్యవసాయ అధికారి డి ఉష, ఇబ్రహీంపట్నం వ్యవసాయ అధికారి విద్యాదారితో కలిసి పరిశీలించారు. ముకునూరు రైతు వేదిక వద్ద రైతు నేస్తం కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ... రైతులు ప్రతి ఒక్కరు "ఫార్మర్ రిజిస్ట్రీ" తప్పనిసరిగా చేయించుకోవాలని ఆమె సూచించారు. ఫార్మర్ రిజిస్ట్రీ చేసుకోవడం వల్ల రైతుల వేసిన పంటలను అందులో రిజిస్టర్ చేయడం జరుగుతుందని, పట్ట నష్టం వాటిల్లినప్పుడు దీనిద్వారా రైతులకు మేలు జరుగుతుందని ఆమె తెలిపారు. దండుమైలారం గ్రామంలో అమలవుతున్న ప్రకృతి వ్యవసాయం పథకం, అమలు చేస్తున్న రైతుల పొలాలను సందర్శించడం జరిగిందన్నారు. సేంద్రియ వ్యవసాయంపై ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు ఉంటాయని, జిల్లా, రాష్ట్రస్థాయిలో శిక్షణ పొందడానికి ప్రకృతి వ్యవసాయం క్లస్టర్ దండుమైలారం ముక్కునూరు గ్రామాల నుండి ఇద్దరు "కృషి సఖి"లను ఎంపిక చేస్తారని, ఆసక్తి ఉన్న మహిళలు వ్యవసాయ సంచాలకుల కార్యాలయంలో సంప్రదించాలని డిఏఓ తెలిపారు. రైతులకు అవసరమైన ఎరువులు సొసైటీ ద్వారా అందుబాటులో ఉన్నాయని, వివిధ సొసైటీలలో 87 మెట్రిక్ టన్నుల యూరియా ఇప్పటికే అందుబాటులో ఉండగా, మరో రెండు రోజులలో 100టనులు రానున్నాయని ఆమె తెలిపారు. జిల్లాలో వర్షాలు సమృద్ధిగా పడుతున్నందున దప్పాల వారీగా యూరియా వాడాలని రైతులకు సూచించారు. యూరియా కరిగి భూగర్భ జలాలతో కలిసి పంటకు అందకుండా పోయే పరిస్థితిని నివారించి ఖర్చు తగ్గించుకోవాలని రైతులను కోరారు.

## ఆయుర్వేద వైద్యంతో మోసగిస్తున్న ముఠా అరెస్టు



**ఆదిలాబాద్, మహా:** అనారోగ్యంతో బాధపడుతున్న వారి బలహీనతను ఆసరాగా చేసుకుని ఆయుర్వేదిక్ మందుల పేరుతో నకిలీ మూలికలను అందిస్తూ ప్రజలను మోసం చేస్తున్న ముఠాను అదుపులోకి తీసుకున్నట్లు ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. స్థానిక వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన పాల్గొని.. పట్టణంలో సాయి ఆయుర్వేదిక్ మందుల దుకాణం పేరుతో ముఠా నిర్వహిస్తున్న అక్రమాలపై వివరాలను వెల్లడించారు. ఆసుపత్రుల వద్ద వివిధ వ్యాధులతో బాధపడుతున్న వారిని గుర్తించి ఆయుర్వేద బాబా ద్వారా అనారోగ్య సమస్యలను నయం చేస్తామని నమ్మిస్తూ నకిలీ మూలికలు ఇస్తున్న ముఠాను అరెస్టు చేసినట్లు ఎస్పీ తెలిపారు. ఇందులో ప్రధాన సూత్రధారి అయిన కుమార్ అలియాస్ బాబా ప్రస్తుతం పరారీలో ఉన్నారని, మిగిలిన ఎనిమిది మందిని అరెస్టు చేసినట్లు వెల్లడించారు. ఎటువంటి అనారోగ్య సమస్యకైనా చికిత్స ఉందని బాధితులను నమ్మబలికి ఒక గ్రాము నకిలీ మూలికలకు రూ.5 వేల నుండి రూ.10 వేల వరకు తీసుకున్నారని పేర్కొన్నారు. నిందితులంతా కర్ణాటక రాష్ట్రానికి చెందిన వారని, ఇదివరకే పలు జిల్లాల్లో వీరు మోసాలకు పాల్పడ్డారని తెలిపారు. ప్రజలు గుర్తింపు పొందిన ఆయుర్వేద మందులనే వాడాలని సూచించారు. ప్రధాన నిందితుడిని పట్టుకునేందుకు ప్రత్యేక బృందం ఏర్పాటు చేసినట్లు వివరించారు. కీలక నిందితుడు మిగిలిన ఎనిమిది మందికి నకిలీ పేర్లతో మొబైల్ ఫోన్లు, సిం కార్డులు ఇచ్చారన్నారు. ప్రజలను మోసం చేసిన నగదును సమానంగా పంచుకునేవారని పేర్కొన్నారు. ముఠా సభ్యులను చాకచక్యంగా పట్టుకున్న ఆదిలాబాద్ వన్ టౌన్ ఇన్స్పెక్టర్ బి.సునీల్ కుమార్, ఎస్సై నాగనాథ్ లను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. సమావేశంలో ఆదిలాబాద్ డీఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి, పట్టణ సిఐ లు బి. సునీల్ కుమార్, సిహెచ్. కరుణాకర్ రావు, కె. స్వామి, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## భక్తి ప్రపత్తులతో నాగ పంచమి వేడుకలు



**ఆదిలాబాద్, మహా:** జిల్లావ్యాప్తంగా నాగపంచమి పర్వదినాన్ని భక్తి ప్రపత్తుల నడుమ జరుపుకున్నారు. శ్రావణ శుక్ల పంచమి నాడు మహిళలు భక్తి శ్రద్ధలతో నాగ దేవతలకు విశేషపూజలు చేయడం ఆనవాయితీగా వస్తోంది. ఈ నేపథ్యంలో జిల్లా కేంద్రంలోని పలు కాలనీలలో పాము పుట్టల వద్ద మహిళలు పూజలు చేసి, నాగ దేవతను వేడుకున్నారు. పాము పుట్టల వద్ద మహిళలు పాలు పోసి, పూజలను నిర్వహించారు. ముఖ్యంగా డైట్ మైదానం, గాంధీ పార్క్, మహిళా డిగ్రీ కళాశాల తదితర ప్రాంతాల్లో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని పూజలు చేశారు. పుట్ట వద్ద పసుపు, కుంకుమ, గంధంతో పూజాధికాలు నిర్వహించారు. దీపం, అగరవత్తులు వెలిగించి నాగదేవతను స్మరించుకుని భక్తిగా పూజలు చేసి.. నైవేద్యంగా పాలు పోశారు. నాగ పంచమీ సందర్భంగా ఉపవాస దీక్షలు ఆచరించిన మహిళలు.... తమ కుటుంబ సభ్యులు సుఖ సౌఖ్యాలతో సంతోషంగా ఉండాలని కోరుకుంటూ ప్రత్యేక పూజలు చేశారు. నాగ దోషం కలవారు సైతం దోష నివారణకై పుట్టల వద్ద పూజలు నిర్వహించారు.

# ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ విద్య

## విద్యార్థులకు పాఠశాల బ్యాగులు అందజేసిన ఫౌండేషన్



**మంచిర్యాల, మహా :** ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ విద్య పోటీ పడుతుందని రఘునాథ్ వెరబెల్లి ఫౌండేషన్ అధ్యక్షుడు రఘునాథ్ వెరబెల్లి ప్రశంసించారు. మంగళవారం మంచిర్యాల పట్టణం చెన్నూర్ రోడ్ ప్రభుత్వ పాఠశాల, నస్పూర్ పట్టణం శీగల్ పహాడ్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు స్కూల్ కిట్స్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు పోటీతత్వం అలవర్చుకొని మెరుగైన ఉత్తీర్ణత సాధించాలని అన్నారు. విద్యార్థులకు ఉన్నత చదువుతోనే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని వివరించారు. ప్రతి ఒక్కరూ కష్టపడి చదివి జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని రఘునాథ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఫిల్టర్ బెడ్లను పర్యవేక్షించిన ఏఐటీయూసీ నాయకులు

## కార్మికుల తాగునీరుకు మూడు బోర్ వెల్స్ ఏర్పాటు

## కేకే-3 ఏ సెక్షన్ ఫిల్టర్ బెడ్ నుండి కాలనీలకు నీరు



**మందమర్రి, మహా :** సింగరేణి కాలరీస్ కంపెనీ మందమర్రి ఏరియా కేకే 3,5 ఫిల్టర్ బెడ్లను మంగళవారం గుర్తింపు సంఘం (ఏఐటీయూసీ) నాయకులు, సివిల్ అధికారులతో కలిసి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఏరియా గుర్తింపు సంఘం మందమర్రి బ్రాంచి కార్యదర్శి సలేంద్ర సత్యనారాయణ, బ్రాంచి ఉపాధ్యక్షులు భీమనాధుని సుదర్శన్ లు మాట్లాడుతూ నిత్యం నీటిని శుద్ధి చేసే ఫిల్టర్లలోని స్లడ్జ్‌లను ఎప్పటికప్పుడు తొలగించాలని ఆదేశించారు. ఇలా శుద్ధి చేసిన నీటిని మాత్రమే కార్మికుల కాలనీలకు సరఫరా చేయాలని అన్నారు. తాగునీటి ఎద్దడి నివారించేందుకు మందమర్రి జీఎం జి దేవేందర్ కొత్త బోరుబావులను విచ్చిస్తున్నారని అన్నారు. స్థానిక కార్మిక వాడలకు తాగునీరు అందించేందుకు సింగరేణి యాజమాన్యం 9 కోట్ల రూపాయలతో మూడు బోరుబావులను తవ్వించినట్లు వెల్లడించారు. రోజు ఫిల్టర్ బెడ్లలో శుద్ధి అయిన నీటిని టెస్టింగ్ (పరీక్ష) చేయించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సివిల్ పిట్ కార్యదర్శి కలవల శ్రీనివాస్, టేకుమట్ల తిరుపతి, జి సుదర్శన్ రెడ్డి, సివిల్ అధికారి రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ కార్డుల పంపిణీ నిరంతర ప్రక్రియ

## జిల్లా కలెక్టర్ రాజర్శి షా


## నాలుగు మండలాల లబ్ధిదారులకు కార్డులు పంపిణీ



**ఆదిలాబాద్, మహా:** రేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన అందరికి కార్డులు అందిస్తుందని జిల్లా కలెక్టర్ రాజర్శి షా అన్నారు. జైనథ్ మండల కేంద్రంలో మంగళవారం భోరజ్, జైనథ్, సాత్నాల, బేల మండలాల లబ్ధిదారులకు ఎమ్మెల్యే పాయల్ శంకర్ తో కలిసి నూతన రేషన్ కార్డులు అందజేశారు. ఈ సందర్భం గా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం సన్నబియ్యం, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, మహాలక్ష్మి పథకంతో పాటు మహిళలను కోటీశ్వరులను చేయాలనే దృఢ సంకల్పంతో ముందుకు సాగుతోందని తెలిపారు. రేషన్ కార్డుల్లో పేర్లు నమోదు కాని వారు నమోదు చేసుకోవాలని సూచించారు.తప్పుగా నమోదై ఉంటే స్వచ్ఛందంగా తీసి వేయించాలని తెలిపారు. ఎమ్మెల్యే పాయల్ శంకర్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే సంక్షేమ పథకాలు అర్హులకు అందించేలా కృషి చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లెపూల నర్సయ్య, ఆర్డీ ఓ స్రవంతి, డీఎస్ఓ వాజీద్ అలీ, ఆయా మండలాల తహసీల్దార్ లు పాల్గొన్నారు.

# భూపాలపల్లి జిల్లాలో సంక్షేమ పథకాల అమలు క్లస్టర్ అధికారులు

**కాటారం, మహా :** జిల్లాలో జరిగే ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యకలాపాలు, ప్రజాసేవల అమలుపై సమగ్ర పర్యవేక్షణకు క్లస్టర్ అధికారులను నియమించినట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.ప్రభుత్వ ఆదేశాల మేరకు మండలాల్లో ప్రభుత్వ సేవల అమలు, రెగ్యులేటరీ చర్యలు, సంక్షేమ కార్యక్రమాల అమలుపై పటిష్టమైన పర్యవేక్షణ చేయాలని స్పష్టం చేశారు. సంక్షేమ పథకాలు అమలు చేసేందుకు జిల్లాలో క్లస్టర్ అధికారులు నియమించారు. కాటారం, మలహార్ రావు, మహాముత్తారం మండలాలకు కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, మహాదేవపూర్ పలిమెల మండలాలకు డిఎఫ్ఓ నవీన్ రెడ్డి, భూపాలపల్లి, ఘనపూర్ మండలాలకు జేసీ కె అశోక్ కుమార్, కొత్తపల్లిగోరి, రేగొండ,చిట్యాల మండలాలకు జేసి విజయ లక్ష్మి, మొగుళ్ల పెల్లి, టేకుమట్ల మండలాలకు భూపాలపల్లి ఆర్డీవో ఎం రవి లను జిల్లా కలెక్టర్ నియమించారు. క్లస్టర్ అధికారులు మండల ప్రత్యేక అధికారులతో సమన్వయంతో పనిచేసి, అన్ని ప్రభుత్వ కార్యక్రమాలను పర్యవేక్షించాల్సి ఉంటుందని ఆయన పేర్కొన్నారు.



GOVERNMENT OF TELANGANA
PROCEEDINGS OF THE DISTRICT COLLECTOR JAYASHANKAR BHUPALPALLY
PRESENT: SRI RAHUL SHARMA, I.A.S.,

Progs.No.H2/533/2025, Dt. .07.2025

Sub: Public Servants - Jayashankar Bhupalpally District – overall supervision on allotted mandal – Appointed as Cluster officer – orders Issued.

Read: 1. Instructions of the Hon'ble Chief Minister of Telangana in Video Conference held on 20.07.2025.
2. Instructions of the District Collector, Jayashankar Bhupalpally.

-oOo-

ORDER:

In the reference 1st read above, the Hon'ble Chief Minister of Telangana held a detailed Video Conference with all District Collectors and key department officials on 20.07.2025 to review field-level preparedness and performance across several critical domains. During the meeting, the Chief Minister issued specific instructions relating to emergency management, Public service delivery, and Regulatory enforcement and welfare implementation.

The following officers are hereby appointed as Cluster officers to ensure over all supervision on allotted mandals.

Cluster & Mandal Special Officers details

| S.no | Name & Designation of the Cluster Special Officer | Name of the Mandal | Name & Designation of the Mandal Special Officer |
|---|---|---|---|
| 1 | Mayank Singh ,IAS Sub Collector ,Kataram Mobile:7995088369 | Kataram | P.Blakrishna, DRDO Mobile:9281481806 |
| 2 | | Malharrao | Y.Vijay Kumar, District Fisheries Officer Mobile:8500473831 |
| 3 | | Mahamutharam | A.Venkateswarlu, ED SC Corporation Mobile:7093117434 |
| 4 | Naveen Reddy, IFS, District Forest officer Mobile: 9440810090 | Mahadevpur | Kiran, DCSO Mobile: 8522812225 |
| 5 | | Palimela | Kranthi Kiran (FAC), DBCDO Mobile: 94944326620 |
| 6 | P.Ashok kumar, Addl Collector (Revenue), Mobile: 7995088367 | Bhupalpally | C.Baburao, CPO Mobile:9000855202 |
| 7 | | Ghanpur Mlg | Dr.Kumara Swamy, DVAHO Mobile:7337396427 |
| 8 | L.Vijayalaxmi (FAC) Addl Collector (LB), Mobile:7993852666 | Kothapalligori | Ramulu, DMCS Mobile:7995050725 |
| 9 | | Regonda | A.Sunil kumar(FAC), DHSO Mobiel: 8977714063 |
| 10 | | Chityal | M.Valyanaik, DCO Mobiel: 9100115743 |
| 11 | N.Ravi RDO, Bhupalpally Mobile:7995059392 | Mogullapally | Manasa, Distric Audit Officer Mobiel: 9949320989 |
| 12 | | Tekumatla | J.Bapurao(FAC), DAO Mobiel: 8919574029 |

అధికారులను సమన్వయం చేస్తూ పనిచేసి మండలాలలో అన్ని ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలును పర్యవేక్షించాలని సూచించారు.

# నామినేటెడ్ పోస్టుల భర్తీతో కాంగ్రెస్‌లో జోష్

**కాటారం, మహా :** మంథని అసెంబ్లీ నియోజకవర్గంలో నామినేటెడ్ పోస్టులు భర్తీ చేయడంతో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తల లో జోష్ పెరిగింది. కాటారం, మంథని, కమాన్ పూర్ మార్కెట్ కమిటీలకు ఒకేసారి చైర్మన్, కార్యవర్గ సభ్యులను లను నియమించారు. రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు నామినేటెడ్ పోస్టుల భర్తీకి శ్రీకారం చుట్టారు. కాటారం మార్కెట్ కమిటీ చైర్మన్గా మాజీ ఎంపీపీ భార్య పథకాన్ని తిరుమల, వైస్ చైర్మన్గా బ్రహ్మారెడ్డి డైరెక్టర్లను నియమించారు. శ్రీ కాలేశ్వరం ముక్తేశ్వర స్వామి దేవస్థానం ఆలయ కమిటీ ని నియమించాల్సి ఉంది. సరస్వతీ పుష్కరాలు సమయంలో ఉత్సవ కమిటీ నియమించారు. పుష్కరాల లో మాత్రమే పాలకవర్గం విధులు నిర్వహించారు.

రెండు నెలలు గడిచినప్పటికీ పూర్తిస్థాయి పాలకవర్గం మీ అమ్మకం తిరగడం లేదు ఎప్పుడు పాలకవర్గాన్ని నియమిస్తారని కాంగ్రెస్ శ్రేణులు నిరీక్షిస్తున్నారు .ఉత్సవ కమిటీని మళ్లీ కంటిన్యూ చేస్తారా కొత్తవారిని నియమిస్తారనేది మంత్రి శ్రీధర్ బాబు ఆలోచనలోనే ఉందని కాంగ్రెస్ వర్గాలు పేర్కొంటున్నాయి. మంథని అసెంబ్లీ నియోజకవర్గం నుండి మలహర్ మండలానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు ఐత ప్రకాశ్ రెడ్డి రాష్ట్ర ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్ గా ఏడాదికి పైగా పనిచేస్తున్నారు. మహాదేవపూర్ కు చెందిన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఇటీవల భూపాలపల్లి జిల్లా గ్రంథాలయం సంస్థ చైర్మన్గా బాధ్యతలు చేపట్టారు. కాటారం మార్కెట్ కమిటీ ఎస్సై మహిళకు రిజర్వ్ అయింది. కాటారం మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య భార్య తిరుమలను మంత్రి శ్రీధర్ బాబు నియమించారు ప్రమాణస్వీకారం చేయాల్సి ఉంది. స్థానిక సంస్థల ఎన్నికలకు ముందు నామినేటెడ్ పోస్టుల భర్తీ కావడంతో కాంగ్రెస్ శ్రేణుల్లో జోష్ నెలకొంది. పదవుల కోసం ఆశించిన కొందరు నాయకులు ప్రాతినిధ్యం లభించకపోవడంతో నిరాశలో ఉన్నారు. తాజాగా తెలంగాణ రాష్ట్ర మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ గా దండు రమేష్ ను ప్రభుత్వం నియమించింది.

# బోగస్ వాహన రిజిస్ట్రేషన్, ఇన్సురెన్స్ సర్టిఫికేట్ల తయారీ ముఠా అరెస్టు

- 15 మంది బ్రోకర్లు అరెస్టు, ఐదుగురు పరారీ
- పెద్ద మొత్తంలో లాప్టాప్ లు, హార్డ్ డిస్కులు, కంప్యూటర్లు స్వాధీనం
- వివరాలు వెల్లడించిన సెంట్రల్ జోన్ డీసీపీ షేక్ సలీమా




**వరంగల్, హన్మకొండ మహా;** వరంగల్ , హనుమకొండ జిల్లాల్లో రెండు వేర్వేరు సంఘటనల్లో రాష్ట్ర ప్రభుత్వ ఖజానాకు నష్టం కలిస్తూ బోగస్ వాహన రిజిస్ట్రేషన్, ఇన్సురెన్స్ సర్టిఫికేట్లను తయారీ చేసున్న రెండు ముఠాలకు సంబంధించి 15 మందిని కేటుగాళ్ళ ను టాస్క్ ఫోర్స్, హన్మకొండ, మీల్స్ కాలనీ, కెయూసి పోలీసులు ఆర్.టి.ఏ అధికారులతో సంయుక్తంగా కలిసి అరెస్టు చేయగా మరో ఐదుగురు నిందితులు ప్రస్తుతం పరారీలో వున్నారు. పట్టుబడిన నిందితుల నుండి పోలీసులు 6 డెస్క్ టాప్ కంప్యూటర్లు, 2 ల్యాప్ టాప్లు, 2 థర్మల్ ప్రింటర్స్, 17 సెల్ ఫోన్ల తో పాటు కంప్యూటర్ చిప్ తో కూడిన పివిసి కార్డులు, కార్డు ప్రింటింగ్ కు అవసరమైన సామగ్రిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ప్రస్తుతం పరారీలో వున్న నిందితులు లక్ష్మమ్మ, సతీష్, వేల్పుల ప్రశాంత్, దేవుల పల్లి శ్రావణ్, మామిడి రాజు అలియాస్ భూపాలపల్లి రాజు వున్నారు. పట్టుబడిన నిందితుల్లో అధికశాతం ఆర్.టి.ఓ బ్రోకర్లు, వాహన కన్సల్టెన్సీ యజమానులు వున్నారు. ఈ అరెస్టుకు సంబంధించి సెంట్రల్ జోన్ డిసిపి షేక్ సలీమా వివరాలను వెల్లడిస్తూ.. ఈ రెండు కేసులకు సంబంధించి హన్మకొండ పోలీసులు అరెస్టు చేసిన ఇద్దరు ప్రధాన నిందితులైన ఎమ్.డి. ఆసిఫ్ ఖురేషి, వడ్లకొండ శ్రీనివాస్ లు ఆర్.టి.ఏ ఏజెంట్లుగా చెలామణి అవుతున్నారు. ఫైనాన్స్ ద్వారా వాహనాలు కొనుగోలు చేసిన వాటి వాయిదాలు తిరిగి చెల్లించని పక్షంలో ఫైనాన్స్ సంస్థలు స్వాదీనం చేసుకున్న వాహనాలను సదరు వాహన ఫైనాన్స్ సంస్థలు తిరిగి విక్రయించే సమయంలో తప్పనిసరిగా ఫ్రేష్ రిజిస్ట్రేషన్ కార్డు కొసం ఆర్.టి.ఓ కార్యాలయానికి ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాల్సి వుంటుంది. కాగా వాహన ఫైనాన్స్ సంస్థలు అలా చేయకుండా స్వాధీనం చేసుకున్న వాహనాలను నేరుగా స్థానికంగా వున్న వాహన కన్సల్టెన్సీ వ్యాపారస్తులకు నో అబ్జెక్షన్ సర్టిఫికెట్లతో పాటు ఓరిజినల్ వాహన రిజిస్ట్రేషన్ కార్డు లేకుండా వాహనాన్ని విక్రయించేవారు. దీనితో వాహన కన్సల్టెన్సీ వ్యాపారస్తులు వాహనాలను విక్రయించేందుకు గాను అవసరమైన ఒరిజినల్ రిజిస్ట్రేషన్ పత్రాల కొసం ప్రధాన నిందితులను సంప్రదించేవారు.

దీనితో నిందితులు కన్సల్టెన్సీ ద్వారా విక్రయించే వాహనాలకు సంబంధించిన పూర్తి వివరాలను ఆన్లైన్ ద్వారా సేకరించి, ఆన్లైన్ లో కొనుగొలు చేసిన పి.వి.సి. కార్డ్ లపై, ఆర్.టి.ఓ కార్యాలయాల నుంచి అక్రమంగా వివిధ మార్గాల్లో సేకరించిన ఓరిజినల్ కార్డుల పై థర్మల్ ప్రింటింగ్ మిషన్ ద్వారా ఒరిజినల్ తరహాలో రిజిస్ట్రేషన్ కార్డులను తయారు చేసి కన్సల్టెన్సీ వ్యాపారస్తులకు అందించడంతో కన్సల్టెన్సీ వ్యాపారస్తులు వాహన ఫైనాన్స్ సంస్థల నుండి కొనుగొలు వాహనాలను ప్రజలకు విక్రయిస్తూ బోగస్ రిజిస్ట్రేషన్ పత్రాలను ఉపయోగించి ఆన్లైన్ లో ఫ్రెష్ రిజిస్ట్రేషన్లను ఆర్.టి.ఏ నుండి జారీ చేయిస్తున్నారు. మరో సంఘటనలో కె.యూ.సి, మీల్స్ కాలనీ పోలీస్ స్టేషన్ల పరిధిలో పోలీసులు అరెస్టు చేసిన నిందితులందురూ ఆర్.టి.ఏ బ్రోకర్లుగా పనిచేస్తూ ఫిట్నెస్ సర్టిఫికేట్ రెన్యూవల్ అవసరం ఉన్న వాహనాలకు, ఓనర్ షిప్ ట్రాన్స్ఫర్ సమయంలో ఆర్.టి.ఏ నిబంధనల ప్రకారం వాహన బీమా పత్రాలు తప్పనిసరి కావున దానిని ఆసరాగా చేసుకొని, అవసరమైన భీమా పత్రాల కొసం ఈ ముఠా సభ్యులు ముందుగా ఒక ఓరిజినల్ భీమా పాలసీని తీసుకొని, వారికి వున్న పరిజ్ఞానంతో పాలసీపై ఉన్న వివరాలను మార్చి వాటి స్థానంలో వారికి కావల్సిన వాహన వివరాలు, కావాల్సిన పాలసీ గడువు తేదీలతో కూడిన బోగస్ వాహన పాలసీలను రూపొందించే వారు. ఈ విధంగా రూపొందించిన భీమా పత్రాలను ఆర్.టి.ఓ కార్యాలయానికి ఆన్లైన్లో దరఖాస్తు చేసి ఫిటెనెస్ రెన్యూవల్ సర్టిఫికెట్ పొందే విధంగా నిందితులు వాహనదారులకు సహకరిస్తూ వారి వద్ద నిందితులు పెద్ద మొత్తంలో డబ్బు వసూళ్ళకు పాల్పడేవారు. రెండు వేర్వురు సంఘటనల్లో హన్మకొండ పోలీసులు ఆరుగురుని అరెస్టు చేయగా, మీల్స్ కాలనీ పోలీసులు ఆరుగురుని, కెయూసి పోలీసులు మరో ముగ్గురుని అరెస్టు చేసారు. ఈ రెండు సంఘటనల్లో నిందితులు బోగస్ రిజిస్ట్రేషన్ కార్డ్స్, బోగస్ భీమా పత్రాలను అందజేయడం ద్వారా పెద్ద మొత్తంలో ప్రభుత్వ ఖజానాకు నష్టం కలిగింది. అలాగే ఆర్.టి.ఓ విభాగానికి సంబంధించి ఎవరైన ఉద్యోగులు నిందితులకు సహకరించారనే కోణంలో పోలీసులు విచారణ జరుపుతున్నట్లు సెంట్రల్ జోన్ డిసిపి షేక్ సలిమా వెల్లడించారు. నిందితులను పట్టుకొవడంలో ప్రతిభ కనబరిచిన వరంగల్ ఏసిపి శుభంప్రకాశ్, హన్మకొండ ఏసిపి నర్సింహరావు, టాస్క్‌ఫోర్స్ ఏసిపి మధుసూధన్, ఇన్స్‌స్పెక్టర్లు సత్యనారాయణ రెడ్డి, శ్రీధర్, బాబులాల్, పవన్ కుమార్ తో పాటు కెయూసి, మిల్స్ కాలనీ, హన్మకొండ ఇన్స్‌స్పెక్టర్లు రవికుమార్, బొల్లం రమేష్, మచ్చ శివకుమార్ తో పాటు, టాస్క్‌ఫోర్స్, కెయూసి, మిల్స్ కాలనీ, హన్మకొండ పోలీస్ స్టేషన్లకు చెందిన ఎస్.ఐలు, ఇతర పోలీస్ సిబ్బంది ని సెంట్రల్ జోన్ డిసిపి అభినందించారు.

# విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికి తీయాలి

## కాళేశ్వరంలో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**కాటారం, మహా :** విద్యార్థుల్లో సృజనాత్మకతను అభివృద్ధి చేస్తే చదువులో అద్భుతాలు సాధిస్తారని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. మంగళవారం మహాదేవపూర్ మండలంలోని కాళేశ్వరం గ్రామంలో విస్తృతంగా పర్యటించారు. కాళేశ్వరం ఉన్నత పాఠశాలలో కలెక్టర్ మాట్లాడారు. విద్యార్థుల్లో ఆత్మస్థైర్యాన్ని పెంపొందించాలని, అవకాశాలు కల్పిస్తే వారు తమ లక్ష్యాలను సాధిస్తారని తెలిపారు. విద్యార్థులు లక్ష్యం పెట్టుకుని కృషి, పట్టుదలతో చదవాలని అపుడే అనుకున్న లక్ష్యాన్ని సాదించగలమని తెలిపారు.

**విద్యార్థుల ప్రతిభకు కలెక్టర్ ప్రశంసలు**

9వ తరగతి విద్యార్థిని అక్షయ భౌతిక శాస్త్రంలో న్యూటన్ సిద్ధాంతాలపై నిర్వహించిన దశావతారం పై నిర్వహించిన "వండర్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు" కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా 9వ తరగతి విద్యార్థిని అక్షయ భౌతికశాస్త్రంలో చేసిన దశావతారం ప్రదర్శన ఆకట్టుకుందని అభినందించారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు వండర్ బుక్ ఆఫ్ వరల్డ్ లో స్థానం దక్కించుకోవడం చాలా సంతోషమని తెలిపారు. ప్రతి విద్యార్థి పాఠశాల స్థాయి నుండి లక్ష్యాన్ని నిర్దేశించుకుని ఆ లక్ష్య సాధనకు నిర్విరామంగా కృషి చేయాలని అన్నారు. కష్టమైన భౌతికశాస్త్రంలో 10 మంది విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు మధ్యలో ఇతర అంశాలతో మిళితంగా సమాధానాలు ఇవ్వడమేకాక, శాస్త్రవేత్తల పేర్లు, చిత్రాలను గుర్తుపెట్టుకొని అద్భుతంగా వివరించిన విధానాన్ని కలెక్టర్ ప్రశంసించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, విద్యార్థుల్లో ఆత్మస్థైర్యాన్ని పెంపొందించాలని, అవకాశాలు కల్పిస్తే వారు తమ లక్ష్యాలను సాధిస్తారని తెలిపారు. విద్యార్థులు లక్ష్యం పెట్టుకుని కృషి, పట్టుదలతో చదవాలని అపుడే అనుకున్న లక్ష్యాన్ని సాదించగలమని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థుల ను భవిష్యత్తు లో ఏమి అవుతారని అడుగగా లాయర్, ఐఐటీ ఇంజినీర్, డాక్టర్, ఉపాధ్యాయులు, లెక్కల ప్రొఫెసర్ అవుతామని చెప్పగా అభినందించారు. ఉన్నత స్థాయికి చేరి తల్లి దండ్రులకు, గ్రామానికి, జిల్లాకు, రాష్ట్రానికి తద్వారా దేశానికి సేవ చేసే పౌరులుగా ఎదిగి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని తెలిపారు. ఉపాధ్యాయులు వల్ల ఏ పదవినైనా సాదించగలమని అలాంటి ఉపాధ్యాయుల వల్లనే నేను కలెక్టర్ కాగలిగానని తెలిపారు. భౌతికశాస్త్రంలో న్యూటన్ గమన నియమాలపై అక్షయ ప్రదర్శించిన దశావతారం మాదిరిగానే సృజనాత్మకతకు ప్రోత్సాహం అందించాలని పేర్కొన్నారు.విద్యార్థుల ప్రతిభను వెలికితీసేందుకు, వారిలోని పాప్షిక మేధస్సును పదిలపరచేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని కలెక్టర్ తెలిపారు.

**కనుబొమ్మలతో కోడింగ్ విద్యార్థుల ప్రతిభ**

అనంతరం కను బొమ్మలతో మహాదేవపూర్ 8వ తరగతి విద్యార్థులు చేసిన కోడింగ్ వీక్షించారు. ఈ టెక్నిక్ ద్వారా మాటలు, పాటలు లేదా సంకేత భాషల అవసరం లేకుండా కేవలం కనుబొమ్మల కదలికలతో ఒకరు రాసిన వాక్యాన్ని మరో విద్యార్థి కనుబొమల ద్వారా గ్రహించి ఖచ్చితంగా చెప్పగలగడం పట్ల అభినందించారు. అనంతరం భౌతిక శాస్త్రంలో న్యూటన్ నియమాలను అవధానం చేసిన విద్యార్థిని అక్షయకు వండర్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు ప్రశంషా పత్రాన్ని, మెడల్ ను అందచేశారు.

**క్రీడా పాఠశాలకు ఎంపికైన విద్యార్థులకు అభినందన**

కాళేశ్వరం గ్రామానికి చెందిన ముగ్గురు విద్యార్థులు కోలా శాన్వి, గంట హరిచందన, నాగుల తులసి రాష్ట్ర స్థాయి క్రీడా పాఠశాలకు ఎంపికైన సందర్భంగా శాలువాతో సన్మానించారు. జూలై 1న హైదరాబాద్‌లో హకీంపేట క్రీడా పాఠశాలలో నిర్వహించిన ఎంపిక పోటీల్లో పాల్గొన్న మన జిల్లా నుండి విద్యార్థులు ఎంపికకావడం పట్ల ఆయన అభినందించారు. కాళేశ్వరం గ్రామానికి చెందిన ఈ ముగ్గురు విద్యార్థులు అథ్లెటిక్స్ విభాగాల్లో ప్రతిభ కనబరిచారని తెలిపారని తెలిపారు. ఈకార్యక్రమానికి వండర్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ ఇంటర్నేషనల్ ఇండియా చీఫ్ కోఆర్డినేటర్ బింగి నరేందర్ గౌడ్, రాష్ట్ర కోఆర్డినేటర్ సిద్ధం అరుణ్ కుమార్ వ్యవహరించారు. హెచ్ఎం రాజేందర్, పిఏసీఎస్ చైర్మన్ చల్ల తిరుపతి రెడ్డి, తహసీల్దార్ రామారావు, ఎంఈఓ ప్రకాష్ బాబు, మధు పాల్గొన్నారు.



# బీఆర్ఎస్ పార్టీ మండల యూత్ అధ్యక్షుడు రామిళ్ల కిరణ్

**కాటారం, మహా :** కాటారం మండలంలో ఇసుక మాఫియా రాజ్యమేలుతున్నదని కాటారం బీఆర్ఎస్ పార్టీ యూత్ మండల అధ్యక్షుడు రామిళ్ల కిరణ్ ఆరోపించారు.మంగళవారం కాటారం మండలంలోని పలు గ్రామాల్లో నిల్వ చేసిన ఇసుక డంపుల దగ్గర నుండి మీడియా తో మాట్లాడారు. విలాసాగర్ మానేరు నది ఇసుక ను డంపులు ఏర్పాటు చేసి,అర్ధరాత్రి సమయం లో వరంగల్, హైదరాబాద్ లాంటి పట్టణాలకు లారీ ల ద్వారా జీరో ఇసుకను తరలించి అమ్ముకుంటున్నారని తెలిపారు. ఈ ఇసుక దందా వ్యవహారం అధికార పార్టీ నాయకుల అండదండలతోనే నడుస్తున్నదని త్వరలోనే అన్ని ఆధారాలతో నిరూపిస్తామని స్పష్ట చేశారు.ఇంతలా బహిరంగంగా ఇసుక డంపులు దర్శనమిస్తున్న సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. దీన్ని బట్టి సంబంధిత అధికారులు మామూళ్ల మత్తులో జరుగుతున్నట్లుగా అర్థమవుతున్నదని రామిళ్ల కిరణ్ ఆరోపించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల నాయకుడు ఉప్పు సంతోష్, మనేం రాజబాబు పాల్గొన్నారు.

# వ్యవసాయ యాంత్రీకరణకు నిధులు మంజూరు

- కొత్తగా నిబంధనలు ప్రకటించిన ప్రభుత్వం
- భూపాలపల్లి జిల్లాకు 66.63 లక్షలు
- ఆగస్టు 5 నుండి లబ్ధిదారుల నుండి దరఖాస్తుల స్వీకరణ




**కాటారం, మహా :** రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ యాంత్రీకరణ పథకానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది ఈ మేరకు మార్గదర్శకాలను విడుదల చేసింది. ఈ మేరకు భూపాలపల్లి జిల్లా వ్యవసాయ శాఖ అధికారులు అందుకు అనుగుణంగా ప్రణాళికను సిద్ధం చేస్తున్నారు. గత ఆర్థిక సంవత్సరం మార్చి నెలలో నిధులు కేటాయించినప్పటికీ మార్చి నెల చివరి వారంలో దరఖాస్తు తీసుకుని అమలు చేయాలని ప్రకటించినప్పటికీ వినియోగం కాలేదు. తాజాగా 2025 26 ఆర్థిక సంవత్సరంలో వ్యవసాయ యాంత్రీకరణ పథకానికి భారీగా నిధులు కేటాయించారు. ఏడాది వ్యవసాయ యాంత్రీకరణ పథకాన్ని పూర్తిస్థాయిలో అమలు చేసేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. 202526 ఆర్థిక సంవత్సరంలో ఈ పథకానికి 46.18 కోట్లను ప్రభుత్వం కేటాయించింది. భూపాలపల్లి జిల్లాకు 66 లక్షల 63 వేలు కేటాయించారు. ఎస్సీ ఎస్టీ బీసీలతో పాటు మహిళా రైతులకు 50 శాతం సబ్సిడీ ఇస్తారు. జనరల్ కేటగిరీ రైతులకు 40 శాతం సబ్సిడీ ఉంటుంది. ప్రస్తుతం పూర్తిస్థాయిలో పథకాన్ని అమలు చేయనున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు వ్యవసాయ యాంత్రీకరణ పథకానికి సంబంధించి ఆగస్ట్ నెల ఐదు నుంచి 15వ తేదీ వరకు రైతుల నుంచి అధికారులు దరఖాస్తులు తీసుకుంటారు. గతంలో దరఖాస్తు చేసిన రైతులను కూడా పరిగణలోకి తీసుకుంటారు.

**కలెక్టర్ చైర్మన్గా జిల్లా స్థాయి కమిటీ**

వ్యవసాయంతీకరణ పథకాన్ని అమలు చేసేందుకు జిల్లా కలెక్టర్ చైర్మన్గా జిల్లా వ్యవసాయ అధికారి కన్వీనర్ గా, ఆగ్రో సంస్థ మేనేజర్, డాట్ సైంటిస్ట్, అధికారి లీడ్ బ్యాంక్ మేనేజర్ సభ్యులు గా ఉంటారు.

**మండల స్థాయిలో ఎంపిక కమిటీ**

ప్రభుత్వం సబ్సిడీపై రైతులకు అందించే వ్యవసాయ పనిముట్ల కోసం చేసుకున్న దరఖాస్తుల పరిశీలన, ఎంపిక కోసంమండల స్థాయిలో ముగ్గురు సభ్యులతో కమిటీని ఏర్పాటు చేస్తారు. కమిటీలో మండల వ్యవసాయ అధికారి తహసీల్దార్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి సభ్యులుగా ఉంటారు. వద్ద నెల ఐదు నుంచి 15వ తేదీ వరకు రైతుల నుంచి అధికారులు దరఖాస్తులు తీసుకుంటారు 16 నుంచి 20 తేది వరకు దరఖాస్తులను పరిశీలిస్తారు. ఆగస్టు 21 నుండి 20వ తేదీ వరకు ఎంపికైన రైతుల నుండి నాన్ సబ్సిడీ డీడీలు తీసుకుంటారు. 27 నుంచి సెప్టెంబర్ 5వ తేదీ వరకు మంజూరు తరలిస్తారు సెప్టెంబర్ 7 నుంచి 17వ తేదీన రైతులకు పరికరాలు పంపిణీ చేస్తారు. వ్యవసాయంత్రం కోసం ప్రభుత్వం నిర్దేశించిన వ్యవసాయ పనిముట్ల జాబితాను అధికారులు ప్రకటిస్తారు. సబ్సిడీపై ప్రభుత్వం వ్యవసాయ పనిముట్లు పంపిణీ చేస్తున్న ఉండడంతో రైతుల నుండి భారీ ఎత్తున డిమాండ్ ఉండే అవకాశం ఉంది. గత బిఆర్ఎస్ పాలనలో వ్యవసాయ యాంత్రీకరణకు ప్రభుత్వం నిధులు మంజూరు చేయలేదు.

# విశేష పండ్ల అలంకరణలో ఆంజనేయస్వామి



**కాటారం, మహా :** కాటారం, మహాదేవపూర్ మండలాల్లో మంగళవారం నాగపంచమి వేడుకలను భక్తులు ఘనంగా నిర్వహించుకున్నారు.మండల కేంద్రమైన కాటారం శ్రీ భక్త ఆంజనేయ స్వామి దేవాలయంలో శ్రావణమాసం మంగళవారం పురస్కరించుకొని భక్తులు విశేష పూజలు నిర్వహిస్తున్నారు. ఆలయ పూజారి నిఖిల్ శాస్త్రి వేకువజామునే శ్రీభక్త ఆంజనేయస్వామికి శివుడికి పంచామృతాభి షేకం నిర్వహించారు. సరిహద్దు మిలటరీ లో జవాన్ గా పనిచేస్తున్న కాటారంకు చెందిన సుంకరి గుణ పటేల్ ఆంజనేయ స్వామికి అరటి పండ్లతో అలంకరించారు. కాటారం శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయంలో సోమవారం నుండి 30 రోజులు శివుడికి రుద్రాభిషేకం, ఆంజనేయ స్వామికి ఆకు పూజలు,ప్రతి మంగళవారం విశేషమైన అలంకరణతో పూజా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పూజారి నిఖిల్ శాస్త్రి తెలిపారు. గోత్రనామాల తో పూజలు చేయించుకునే భక్తులు ఎవరైనా రూ 516 చెల్లిస్తే నెలరోజుల పాటు పూజలు చేయనున్నట్లు ఆలయ పూజారి నిఖిల్ శాస్త్రి వివరించారు. మహాదేవపూర్ మండలంలోని కుదురుపల్లి గ్రామంలో శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో నూతనంగా మకర తోరణం ఏర్పాటు చేశారు. కరీంనగర్ కు చెందిన పరాంకుశం అచ్యుత్ మకరతోరణం ను చేయించారు. మకర తోరణానికి పంచామృతాభిషేకం చేసి ఆంజనేయస్వామి విగ్రహానికి అలంకరించారు. కార్యక్రమంలో ఆలయ పూజారి నిశాంత్, మహాదేవపూర్ పిఏసిఎస్ చైర్మన్ చల్ల తిరుపతి రెడ్డి, కోట లక్ష్మీ సమ్మయ్య, దొడ్ల అశోక్ భక్తులు పాల్గొన్నారు.



# పార్టీ కోసం కష్టపడ్డ నాయకులను గుర్తించండి

- కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఇంచార్జి మీనాక్షి నటరాజన్ కు వినతి పత్రం
- చేనేత విభాగం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చిప్ప వేంకటేశ్వర్లు

**వరంగల్ మహా;** చేనేత విభాగం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చిప్ప వేంకటేశ్వర్లు నేత ఆధ్వర్యంలో హైదరాబాద్ లో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఇంచార్జి మీనాక్షి నటరాజన్ తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ లను కలిసి చేనేత విభాగం రాష్ట్ర అధ్యక్షులు గుడూరు శ్రీనివాస్ కు చేనేత విభాగం రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ పదవి ఇవ్వాలని కోరడం జరిగింది. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం చేనేత కార్మికుల సంక్షేమం కోసం అనేక నూతన పథకాల ద్వారా కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్న ప్రజల్లోకి తీసుకు పోవడం లో వెనకబడు తున్నామని చైర్మన్ పదవి ఇస్తే రాష్ట్రంలోని చేనేత వర్గాల అభివృద్ధికి పాటుపడే అవకాశం ఉంటుందని కోరారు. ఇందుకు స్పందించిన ఇరువురు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుపోతామని వారం లో శుభవార్త వింటారని హామీ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వారిని నూలు దండలతో తయారు చేసిన శాలువాలతో సన్మానించడం జరిగింది.



# టెక్ దిగ్గజాలు.. ఎవరేం చదివారంటే..

టెక్ బిలియనీర్ల ప్రపంచంలో సుందర్ పిచాయ్, ఎలాన్‌మస్క్‌లకు ప్రత్యేక స్థానం ఉంది. సుందర్ పిచాయ్ ఆల్ఫాబెట్ ఇంక్‌కు నాయకత్వం వహిస్తూ, బిలియనీర్ జాబితాలో ఇటీవల చోటు సంపాదించారు. టెస్లా, స్పేస్‌ఎక్స్, ఎక్స్‌ఏఐ వ్యవస్థాపకుడిగా ఎలాన్‌మస్క్ ప్రపంచ కుబేరుల్లో అగ్రస్థానంలో ఉన్నారు. వీరు సారథ్యం వహిస్తున్న కంపెనీల ఉత్పత్తుల ద్వారా నిత్యం పోటీ పడుతున్నారు. ఈ తరుణంలో ఉన్నత విద్యను అభ్యసించే విద్యార్థులు వీరి నుంచి అకడమిక్ ప్రమాణాలతోపాటు చాలా విషయాలు నేర్చుకోవాల్సి ఉంది.

**సుందర్ పిచాయ్**

చెన్నైలో జన్మించిన సుందర్ పిచాయ్ టెక్ ప్రపంచంలో ఎంతో ప్రసిద్ధి చెందారు. చెన్నైలోని అశోక్ నగర్‌లో ఉన్న జవహర్ విద్యాలయంలో ప్రాథమిక విద్య అభ్యసించారు. వానవాణి స్కూల్‌లో హయ్యర్ సెకండరీ ఎడ్యుకేషన్ పూర్తి చేసి ఐఐటీ ఖరగ్‌పూర్‌లో మెటలార్జీ ఇంజినీరింగ్ చేశారు. స్టాన్‌ఫోర్డ్ విశ్వవిద్యాలయం నుంచి మెటీరియల్స్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్‌లో ఎంఎస్ చేశారు. పెన్సిల్వేనియా విశ్వవిద్యాలయం నుంచి వార్టన్ స్కూల్ ద్వారా ఎంబీఏ చేశారు. గూగుల్‌లో ప్రొడక్ట్ మేనేజర్‌గా బాధ్యతలు స్వీకరించి సంస్థ అసాధారణమైన పనితీరుతో గూగుల్ యాజమాన్యం తనకు దాసోహమయ్యేలా చేసుకున్నారు. ముఖ్యంగా గూగుల్ క్రోమ్, గూగుల్ టూల్ బార్స్‌ను అందుబాటులోకి తెచ్చి ఔరా అనిపించుకున్నారు. అందుకు ప్రతిఫలంగా సుందర్ పిచాయ్‌కు గూగుల్ యాజమాన్యం సీఈఓ అనే సింహాసనం మీద కూర్చోబెట్టింది. 2015లో గూగుల్‌లో సీఈఓగా బాధ్యతలు చేపట్టినప్పటి అమెరికన్ స్టాక్ మార్కెట్లైన ఎస్ అండ్ పీ 500, నాస్‌డాక్‌ల్లో గూగుల్ షేర్లను పరుగులు పెట్టేలా చేశారు.

**ఎలాన్ మస్క్**

దక్షిణాఫ్రికాలోని ప్రిటోరియాలో జన్మించిన ఎలాన్ మస్క్ చిన్న వయసులోనే కంప్యూటింగ్‌పై ఆసక్తి పెంచుకుని 10 ఏళ్లకే ప్రోగ్రామింగ్ నేర్చుకున్నాడు. దక్షిణాఫ్రికాలోని తప్పనిసరి సైనిక సేవను నివారించడానికి క్వీన్స్ విశ్వవిద్యాలయంలో చేరడానికి కెనడా వెళ్లారు. రెండేళ్ల తరువాత పెన్సిల్వేనియా విశ్వవిద్యాలయంలో చేరారు. వార్టన్ స్కూల్ నుంచి ఫిజిక్స్, ఆర్థికశాస్త్రంలో మాస్టర్స్ చేశారు. మస్క్ స్టాన్‌ఫోర్డ్ విశ్వవిద్యాలయంలో అప్లైడ్ ఫిజిక్స్ అండ్ మెటీరియల్స్ సైన్స్‌లో పీహెచ్‌డీ కోసం కొంతకాలం చేరారు. కాని కొద్ది రోజులే అందుకు కొనసాగారు.

# దేశంలోనే మొదటి క్లౌడ్ ఆధారిత డెస్క్‌టాప్

ఖరీదైన హార్డ్‌వేర్ అవసరం లేకుండా ఏ స్క్రీన్‌నైనా పూర్తి స్థాయి కంప్యూటర్‌గా మార్చే గేమ్ ఛేంజింగ్ సర్వీస్‌ను రిలయన్స్ జియో 'జియోపీసీ' పేరుతో అందుబాటులోకి తీసుకొచ్చింది. జియో ఫైబర్ లేదా జియోఎయిర్ ఫైబర్‌తో నడిచే క్లౌడ్ ఆధారిత వర్చువల్ డెస్క్ టాప్‌ను జియోపీసీ అంటారు. దీనిద్వారా కేవలం కీబోర్డు, మౌస్ ఉపయోగించి టీవీ లేదా మానిటర్‌ను పర్సనల్ కంప్యూటర్‌గా మార్చుకోవచ్చు. పూర్తిగా క్లౌడ్ మీద ఆధారపడి ఇది కంప్యూటింగ్ సర్వీసు అందిస్తుంది. ఇందులో సీపీయూ ఉండదు. అప్‌గ్రేడ్‌లు ఉండవు. మెయింటెనెన్స్ ఉండదు. ఈ క్లౌడ్ సర్వీస్ కోసం నెలకు రూ.400 నుంచి 'పేయాస్ యూగో' మోడల్ ప్రారంభిస్తున్నట్లు కంపెనీ తెలిపింది. కొత్త యూజర్లకు ఒక నెల ఉచిత ట్రయల్ అందిస్తారు. 8 జీబీ ర్యామ్, 100 జీబీ క్లౌడ్ స్టోరేజ్, ఏఐ ఆధారిత టూల్స్ ఇందులో ఉంటాయి. అడోబ్ ఎక్స్ ప్రెస్‌ను ఉచితంగా అందిస్తారు. ఇది ఫైల్ డిజైన్, ఎడిటింగ్‌కు ఉపయోగపడుతుంది. లిబ్రే ఆఫీస్, మైక్రోసాఫ్ట్ ఆఫీస్ (బ్రౌజర్ కోసం), జియో వర్క్ స్పేస్ వంటి ఉత్పాదక అప్లికేషన్లను సపోర్ట్ చేస్తుంది. ఈ క్లౌడ్‌లో డేటాను సురక్షితంగా స్టోర్ చేసేందుకు వైరస్ అటాక్‌ల నుంచి భద్రత కల్పిస్తారు.

**ఎవరికి ఉపయోగమంటే..**

ఆన్‌లైన్ లెర్నింగ్, కోడింగ్, రీసెర్చ్ కోసం విద్యార్థులకు ఎంతో ఉపయోగపడుతుంది. ముందస్తు పెట్టుబడి లేకుండా సరసమైన కంప్యూటింగ్ కోసం చిరు వ్యాపారాలకు తోడ్పడుతుంది. కుటుంబ సభ్యుల కోసం వినోదాన్ని అందిస్తుంది. క్లౌడ్ టూల్స్‌తో కంటెంట్ క్రియేటర్లు డిజైన్, ఎడిట్, పబ్లిషింగ్‌ను ఉపయోగించవచ్చు.

**ఎలా సెట్ చేయాలంటే..**

జియో సెట్ టాప్ బాక్స్ ఆన్ చేయాలి. యాప్స్ విభాగానికి వెళ్లి జియోపీసీ యాప్‌ను లాంచ్ చేయాలి. కీబోర్డ్, మౌస్‌ను ప్లగ్ ఇన్ చేయాలి. జియో నంబర్‌తో రిజిస్టర్ అయి, సైన్ ఇన్ అవ్వాలి.




# డిజిటల్ చెల్లింపులు జోరు.. ఆర్‌బీఐ - డీపీఐ సూచీ పరుగులు

**ముంబై:** ఇండియాలో డిజిటల్ చెల్లింపులు ఎప్పటికప్పుడు కొత్త రికార్డులను సృష్టిస్తున్నాయి. ఆర్‌బీఐ - డిజిటల్ పేమెంట్స్ ఇండెక్స్ (ఆర్‌బీఐ-డీపీఐ) ఈ ఏడాది మార్చి నెలకు 493.22గా నమోదైంది. దీనికి ఆరు నెలల ముందు.. 2024 సెప్టెంబర్‌లో ఈ సూచీ 455.5గా ఉండడం గమనార్హం. అంటే డిజిటల్ చెల్లింపుల్లో 10.7% మేర వృద్ధి నమోదైంది. చెల్లింపుల సదుపాయాలు, సరఫరా వైపు అంశాలు ఆర్‌బీఐ-డీపీఐ సూచీ బలపడేందుకు దారితీసినట్లు ఆర్‌బీఐ తెలిపింది. ఐదు అంశాల ఆధారంగా చెల్లింపుల తీరును ఆర్‌బీఐ మదింపు వేస్తుంటుంది. ఇందులో చెల్లింపులు చేసే వారు (25% వెయిటేజీ), చెల్లింపులు సదుపాయాలు - డిమాండ్ వైపు అంశాలు (10%) పేమెంట్ (Payment) సదుపాయాలు - సరఫరా వైపు అంశాలు (15%), చెల్లింపుల పనితీరు (45%), వినియోగదారుల కేంద్రీకరణ 5% చొప్పున వెయిటేజీ కలిగి ఉన్నాయి.




**విప్రో ఇన్‌ఫ్రా నుంచి కొత్త బిజినెస్**

న్యూఢిల్లీ: ఇంజినీరింగ్, తయారీ సొల్యూషన్లు అందించే విప్రో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇంజినీరింగ్ (విన్) తాజాగా కొత్త బిజినెస్ విభాగానికి తెరతీసింది. విప్రో ఎలక్ట్రానిక్ మెటీరియల్స్ పేరుతో ఏర్పాటు చేసిన విభాగంపై రూ. 500 కోట్లు ఇన్వెస్ట్ చేయనున్నట్లు పేర్కొంది. ప్రింటెడ్ సర్క్యూట్ బోర్డుల (పీసీబీలు) తయారీలో ఉపయోగించే బేస్ మెటీరియల్స్ తయారీ యూనిట్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపింది. ఇందుకోసం కర్ణాటకలో కాపర్ క్లాడ్ లామినేట్ (సీసీఎల్) తయారీ యూనిట్‌ను నెలకొల్పుతున్నట్లు వివరించింది. దీంతో సుమారు 350 మందికి ఉపాధి లభించనుంది.

**పెగాసిస్టమ్స్ డెవలపర్ల కోసం ఎక్స్‌పర్ట్ సర్కిల్స్**

హైదరాబాద్, బిజినెస్ బ్యూరో: దేశీయంగా తమ డెవలపర్ల కోసం ఎక్స్‌పర్ట్ సర్కిల్స్ సెషన్లను ప్రారంభించింది. ప్రపంచవ్యాప్తంగా తమ డెవలపర్లలో 50 శాతం మంది భారత్‌లో ఉన్నారని, వారు తమ నైపుణ్యాలను మరింతగా పెంచుకునేందుకు ఇవి ఉపయోగపడతాయని పెగాఇన్నోవేట్ 2025 కార్యక్రమం సందర్భంగా కంపెనీ ఎండీ దీపక్ విశ్వేశ్వరయ్య తెలిపారు. పెగా ప్రధాన టెక్నాలజీలైన బ్లూప్రింట్, యాప్ డిజైన్‌లాంటి టెక్నాలజీలు తదితర అంశాల గురించి ఈ సెషన్స్‌లో చర్చిస్తారు. ఒక్కో సెషన్‌లో 50 మంది వరకు పాల్గొనవచ్చని దీపక్ చెప్పారు.

# 'ఏఐ మా ఉద్యోగులను ఏం చేయలేదు'

టెక్ రంగంలో ఉద్యోగాలను ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ భర్తీ చేస్తుందనే భయాలు నెలకొంటున్న తరుణంలో జోహో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లకు ఆశలు రేకెత్తిస్తోంది. జోహోలో ఇంజినీర్లను ఏఐ భర్తీ చేయగలదా అని కంపెనీ సీఈఓ మణి వెంబును అడిగినప్పుడు ప్రస్తుతానికి దాని ప్రభావం లేదని సమాధానం చెప్పారు. ఇటీవల ఓ సమావేశంలో వెంబు మాట్లాడారు. 'కృత్రిమ మేధ కారణంగా జోహోలో ఉద్యోగాల్లో కోత లేదు. మీరు ఏఐ వ్యవస్థను ఒక కంటెంట్‌ను సృష్టించమని అడిగితే అది చాలా మెరుగ్గా కంటెంట్‌ను ఇస్తుంది. అయితే కేవలం ఈ ఫీచర్ మా కంపెనీలో ఉద్యోగాలను తొలగించలేదు. ఇప్పటివరకు కృత్రిమ మేధ కారణంగా మేము సిబ్బందిని తగ్గించలేదు. వాస్తవానికి మరికొందరు ఇంజినీర్లను నియమించుకోవాలని యోచిస్తున్నాం' అని చెప్పారు. ఇటీవల బెంగళూరులో జరిగిన జోహోలిక్స్ కార్యక్రమంలో వెంబు ఈమేరకు వ్యాఖ్యలు చేశారు. ఈ సమావేశంలో జియా అని పిలువబడే కంపెనీ సొంత లార్జ్ లాంగ్వేజ్ మోడల్ (ఎల్‌ఎల్‌ఎం)ను ఆవిష్కరించారు. ఈ కొత్త ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మోడల్ భారతదేశపు మొట్టమొదటి ఎంటర్‌ప్రైజ్ ఏఐ అని చెప్పారు. ఇది సాధారణ ప్రజల కోసం ఉద్దేశించింది కానప్పటికీ, ఈ నమూనా వ్యాపారాలకు ఎంతో తోడ్పడుతుందని తెలిపారు. దీన్ని జోహో ఉత్పాదకత, ఎంటర్‌ప్రైజ్ ప్లాట్‌ఫామ్‌లతో అనుసంధానించినట్లు పేర్కొన్నారు. కృత్రిమ మేధ కంపెనీ వర్క్ ఫ్లోలో భాగమవుతోందని వెంబు చెప్పారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఉద్యోగులకు మరింత సహాయపడుతుందని నమ్ముతున్నారు. 'ఇప్పటివరకు (జోహోలో) మేము కంపెనీలో ఏఐ కచ్చితంగా ఉద్యోగులను భర్తీ చేయడాన్ని చూడలేదు. దానికి బదులుగా ఇది ఉద్యోగులకు సహాయపడుతుంది.



## దేశం-విదేశం NATIONAL-INTERNATIONAL





# ఇక్కడ ఉంది రష్యా.. ఇజ్రాయిల్, ఇరాన్ కాదు

**వాషింగ్టన్:** ఉక్రెయిన్‌తో యుద్ధాన్ని ఆపాలని రష్యాకు అమెరికా ఇచ్చిన డెడ్‌లైన్‌పై ఇప్పుడు ఆ రెండు(అమెరికారష్యా) దేశాల మధ్య మాటల యుద్ధం జరుగుతోంది. ఉక్రెయిన్‌లో రష్యా సృష్టిస్తున్న రక్తపాతాన్ని ఆపకపోతే భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందంటూ కొన్ని రోజుల క్రితం అమెరికా అధ్యక్షుడు ట్రంప్ విధించిన గడువును యూఎస్ రిపబ్లిక్ సెనేటర్ లిండే గ్రాహం గుర్తు చేశారు. ట్రంప్ గడువును రష్యా సీరియస్‌గా తీసుకున్నట్లు కనబడుటం లేదు. గడువు సమీపిస్తోంది. దీనిపై రష్యా స్పందించకపోతే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. ఈ విషయంపై రష్యా మాజీ అధ్యక్షుడు, ప్రస్తుత ఆ దేశ అధ్యక్షుడు పుతిన్‌కు అత్యంత సన్నిహితుడైన దిమిత్రి మెద్వెదేవ్ తీవ్రంగా స్పందించారు. లిండే గ్రాహం చేసిన ట్వీట్‌ను కోట్ చేస్తూ మెద్వెదేవ్ కౌంటరిచ్చారు.

ఇక్కడ అమెరికా రెండు విషయాలు గుర్తుపెట్టుకోవాలి. రష్యాతో ట్రంప్ అల్టిమేటం గేమ్ ఆడుతున్నారు. ఇక్కడ ఉంది రష్యా.. ఇజ్రాయిలో లేక ఇరాన్ దేశమో కాదు. 50 రోజులు లేదా 10... అని కాదు 2 విషయాలను గుర్తుంచుకోవాలి. ప్రతి అల్టిమేటం ముప్పు యుద్ధం వైపు అడుగు అనే విషయం ట్రంప్ గుర్తుంచుకోవాలి. ట్రంప్ చేస్తున్నది రష్యాపైనో, ఉక్రెయిన్ పైనో యుద్ధం కాదు. వేరే పరిణామాలకు దారి తీయెచ్చు(మూడో ప్రపంచ యుద్ధం వచ్చే అవకాశం ఉందని సంకేతాలిస్తూ) ' అంటూ ఘాటుగా స్పందించారు మెద్వెదెవ్.

**రష్యాకు 50 రోజుల సమయమే..**

**ఉక్రెయిన్-రష్యా యుద్ధాన్ని తీవ్రంగా పరిగణిస్తున్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్.. వారి మధ్య యుద్ధాన్ని ఆపేందుకు భారీ సుంకాలు ముప్పుతో హెచ్చరించారు. ఈ క్రమంలోనే రష్యా అధ్యక్షుడు పుతిన్‌కు వార్నింగ్ ఇచ్చారు ట్రంప్. ఉక్రెయిన్‌తో యుద్ధాన్ని ఆపకపోతే రష్యా తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని సోమవారం( జూలై 14) నాడు హెచ్చరించారు. రష్యా అధ్యక్షుడు పుతిన్‌కు 50 రోజుల సమయం ఇస్తున్నా, ఆ లోపు యుద్ధాన్ని ఆపకపోతే మాత్రం సుంకాల పరంగా రష్యా భారీ మూల్యం చెల్లించుకోకతప్పదన్నారు.**

# చైనాలో వరద బీభత్సం.. 34 మంది మృతి

**బీజింగ్:** చైనాను ఆకస్మిక వరదలు అతలాకుతలం చేస్తున్నాయి. వరదల కారణంగా ఇప్పటివరకూ 34 మంది మృతిచెందారు. బీజింగ్‌లో 80 వేలమందికి పైగా ప్రజలు సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లారు. బీజింగ్‌లోని మియున్ జిల్లాలో వరదల కారణంగా 28 మంది మృతి చెందారని, యాంకింగ్ జిల్లాలో ఇద్దరు మృతిచెందారని రాష్ట్ర ప్రసార సంస్థ సీసీటీవీ తెలిపింది. చైనా ప్రీమియర్ లీ కియాంగ్ మీడియాతో మాట్లాడుతూ మియున్‌లో కురిసిన భారీ వర్షాలు, వరదలు తీవ్రమైన ప్రాణనష్టం కలిగించాయని అన్నారు. సహాయక చర్యలు ముమ్మరంగా కొనసాగుతున్నాయన్నారు. కాగా ఆకస్మిక వరదల్లో మృతి చెందినవారి సంఖ్య 34కు చేరిందని చైనా రాష్ట్ర మీడియా నివేదించింది. బీజింగ్‌లో 80 వేల మందికి పైగా ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. మియున్‌లో దాదాపు 17 వేల మంది ముంపు బారినపడ్డారని సమాచారం. హెబీ ప్రావిన్స్‌లో కొండచరియలు విరిగిపడటంతో నలుగురు మరణించారని, మరో ఎనిమిది మంది గల్లంతయ్యారని సమాచారం. లువాన్‌పింగ్ కౌంటీలోని గ్రామీణ ప్రాంతంలో కొండచరియలు విరిగిపడ్డాయి. మియున్ జిల్లాలోని ఒక జలాశయం నుండి అధికారులు నీటిని విడుదల చేశారు. నదుల్లోని నీటి మట్టాలు పెరుగుతుండటంతో ప్రజలు వాటికి దూరంగా ఉండాలని అధికారులు హెచ్చరించారు. మియున్‌లో సంభవించిన భారీ వరదలకు కార్లు కొట్టుకుపోయాయి. సెంట్రల్ బీజింగ్‌కు ఈశాన్యంగా 100 కిలోమీటర్ల దూరంలో ఉన్న తైషిటున్ పట్టణంలో వందలాది చెట్లు నేల కూలాయి. బీజింగ్ పరిపాలన అధికారులు ఉన్నత స్థాయి అత్యవసర సమావేశం ఏర్పాటు చేసి, సహాయక చర్యలు ముమ్మరం చేశారు. భారీ వర్షాలు కురుస్తున్నందును ప్రజలు ఇళ్లలోనే ఉండాలని సూచించారు. పాఠశాలలను మూసివేశారు. నిర్మాణ పనులను నిలిపివేశారు. పర్యాటక రంగ కార్యకలాపాలు నిలిచిపోయాయి.



# నిమిష ప్రియ మరణశిక్ష రద్దు!

**కాంతపురం ఏపీ అబూబకర్ ముస్లియార్ కార్యాలయం ప్రకటన**

**అధికారికంగా ధ్రువీకరించని భారత విదేశాంగ శాఖ**

**సనా:** భారతీయ నర్సు నిమిష ప్రియకు ఎట్టకేలకు మరణశిక్ష నుంచి విముక్తి లభించింది. యెమెన్‌లో మరణశిక్ష ఎదుర్కొంటున్న ఆమెకు గతంలో విధించిన మరణశిక్షను శాశ్వతంగా రద్దుచేసినట్లు భారత గ్రాండ్ ముఫ్తీ, సున్నీ మత ప్రబోధకుడు కాంతపురం ఏపీ అబూబకర్ ముస్లియార్ కార్యాలయం ప్రకటించింది. ఈ మేరకు సోమవారం అర్ధరాత్రి ఆయన కార్యాలయం ఒక ప్రకటన విడుదలచేసింది. అయితే భారత విదేశాంగ శాఖ నుంచి ఇంకా అధికారిక ప్రకటన వెలువడలేదు. ఆమెకు మరణశిక్ష రద్దుచేయాలంటూ వస్తున్న అభ్యర్థనలను పరిశీలించేందుకు యెమెన్ రాజధాని సనా సిటీలో ఒక అత్యున్నత స్థాయి సమావేశం జరిగింది. ఈ భేటీలో ఉత్తర యెమెన్ అధికారులు, అంతర్జాతీయ దౌత్య ప్రతినిధులు పాల్గొన్నట్లు స్థానిక మీడియాలో కథనాలు వెలువడ్డాయి.




# నిత్యం డ్రగ్స్.. రోజంతా మత్తులోనే...

## ఇరాన్ సుప్రీం నేత ఖమేనీపై మొస్సాద్ వ్యాఖ్యలు

**టెల్ అవీవ్:** ఇజ్రాయెల్ గూఢచార విభాగం మొస్సాద్ సంబంధ సోషల్ మీడియా ఖాతాలో ఇరాన్ సుప్రీం నేత అయెతొల్లా ఖమేనీ గురించి తీవ్ర వ్యాఖ్యలు వివాదం రేపుతున్నాయి. ఖమేనీ పాలనకు తగిన వ్యక్తి కారని, డ్రగ్స్‌కు బానిసై ఎప్పుడూ మత్తులోనే జోగుతుంటారని ఆరోపించింది. పర్షియన్ భాషలోని ఈ అకౌంట్‌ను @Mossad Spokesman గా గుర్తించారు. ఇది 'మొస్సాద్ ఫార్సి'గా కూడా పేరుతెచ్చుకుంది. అచ్చు మొస్సాద్ అధికార చానెల్ అకౌంట్ మాదిరిగానే కనిపిస్తుంది. ఇరాన్ లక్ష్యంగా ఇందులో పలు వివాదాస్పద వ్యాఖ్యలు ప్రత్యక్షమవుతుంటాయి. ఇరాన్‌కు ఇబ్బంది కలిగించేలా ఆ దేశ ప్రభుత్వ రహస్య సమాచారం వంటివి ఇందులో కనిపిస్తుంటాయి. అంతేకాదు, పలువురు ముఖ్య నేతలు, అధికారుల గురించిన రహస్య క్విజ్ పోటీలను సైతం ఈ అకౌంట్ నిర్వహిస్తుంటుంది. శుక్రవారం @MossadSpokesman ఎక్స్ అకౌంట్‌లో..'రోజులో సగం నిద్రకు, మరో సగం డ్రగ్స్‌కు బానిసై గడిపే వ్యక్తి దేశాన్ని ఎలా నడపగలరు?..నీళ్లు, కరెంటు, జీవితం'అంటూ పేర్కొంది. అయితే, ఇందులో ఖమేనీ పేరును మాత్రం ప్రస్తావించలేదు. ఇరాన్‌లో కనీస మౌలిక సదుపాయాలైన నీళ్లు, విద్యుత్ కొరతలతోపాటు నిత్యం కనిపించే ప్రజాందోళనలను పరోక్షంగా పేర్కొంది. ఈ పోస్టుకు 48 గంటల్లోనే 1.80 లక్షల మంది స్పందించారు. గత నెలలో ఇజ్రాయెల్-ఇరాన్ మధ్య 12 రోజులపాటు కొనసాగిన సంక్షోభం సమయంలో ఈ అకౌంట్‌లో ఇరాన్ నూతన సైనిక కమాండర్ ఎవరో చెప్పాలంటూ సవాల్ విసరగా ఒక వ్యక్తి కచ్చితమైన పేరును వెల్లడించడం విశేషం. ఈ అకౌంట్‌లో గతంలోనూ ఇలాంటి రెచ్చగొట్టే పోస్టులే ఉండేవి. డ్రగ్స్ వాడే వారు నాయకత్వం వహించగలరా అంటూ ప్రశ్నించింది. ఇందులో ప్రత్యేకంగా అయెతొల్లా ఖమేనీ పేరును ప్రస్తావించనప్పటికీ ఆ తీవ్రత, కంటెంట్‌ను బట్టి ఇరాన్ సుప్రీం లీడరే టార్గెట్ అన్న విషయం తేలిగ్గా ఎవరికైనా అర్థమవుతుంది. పర్షియా భాషలో ఉన్న ఈ పోస్టులను ఆటో-ట్రాన్స్‌లేషన్‌తో అందరూ చదవొచ్చు. ఈ అకౌంట్ తమదేనంటూ ఇజ్రాయెల్ అధికారికంగా ఎటువంటి ప్రకటనా చేయలేదు. అయినప్పటికీ ఇరాన్ ప్రజలే లక్ష్యంగా మొస్సాద్ నిర్వహించే మెసేజింగ్ చానెల్‌గానే చెబుతుంటారు.

**ఆపరేషన్ రైజింగ్ లయన్ వేళ...**

గత నెలలో ఇజ్రాయెల్ ఆపరేషన్ రైజింగ్ లయన్ చేపట్టిన వేళ ఈ అకౌంట్ వచ్చిన ఒక పోస్టు తీవ్ర వివాదానికి కారణమైంది. ఇజ్రాయెల్ చేసిన మొట్టమొదటి దాడిలో ఇరాన్‌కు చెందిన ఘొలాం అలీ రషీద్ అనే మిలటరీ కమాండర్ చనిపోయారు. ఆ వెంటనే అలీ షాద్మానీ అనే ఆయన వారసుడు సైతం మృతి చెందారు. ఆయన స్థానంలో కొత్తగా నియమించిన కమాండర్ పేరును ఇరాన్ రహస్యంగా ఉంచింది.







## ఎన్టీఆర్ తర్వాత మరో స్టార్

# హీరోను లైన్లో పెట్టిన రుక్మిణి

ఇతర భాషల్లో హిట్స్ అందుకుంటే వారికి కచ్చితంగా తమిళంలో అవకాశాలు వరిస్తాయి. అలా కోలీవుడ్‌లో మంచి అవకాశాలు అందుకుంటున్న కన్నడ నటి రుక్మిణి వసంత్. ఈ బెంగళూర్ బ్యూటీ 2019లో బీర్బల్ త్రిలోగీ అనే కన్నడ చిత్రం ద్వారా కథానాయకిగా రంగప్రవేశం చేశారు. ఆ తరువాత అప్‌స్టార్ట్స్ అనే హిందీ చిత్రంలో నటించారు. 2023లో నటించిన 'సప్త సాగరాలు దాటి' అనే చిత్రం రుక్మిణి వసంత్‌కు మంచి విజయాన్ని అందించింది. ఆ చిత్రం పలు అవార్డులను సాధించింది. ఆ చిత్రానికి సీక్వెల్‌లోనూ నటించిన రుక్మిణి వసంత్‌కు తరువాత కన్నడ సూపర్‌స్టార్ శివరాజ్‌కుమార్‌కు జంటగా భైరతి రణంగళ్ అనే భారీ చిత్రంలో నటించే అవకాశం వరించింది. అలా అక్కడ స్టార్ హీరోయిగా పేరు తెచ్చుకున్న ఈ భామకు తెలుగు చిత్ర పరిశ్రమ నుంచి కాలింగ్ వచ్చింది. 'అప్పుడో ఇప్పుడో ఎప్పుడో' అనే చిత్రంలో నిఖిల్ సిద్ధార్థ్‌కు జంటగా నటించారు.

ఆ తరువాత కోలీవుడ్‌కు దిగుమతి అయ్యారు. ఇక్కడ శివకార్తికేయన్‌కు జంటగా ఏఆర్.మురుగదాస్ దర్శకత్వం వహిస్తున్న మదరాసి చిత్రంలో నటించే అవకాశం లభించింది. ఈ చిత్రం నిర్మాణంలో ఉండగానే విజయ్ సేతుపతి సరసన ఏస్ చిత్రంలో నటించే అవకాశం వచ్చింది. ఈ చిత్రం ఆ మధ్య విడుదలై మిశ్రమ స్పందనను తెచ్చుకుంది. దీంతో మదరాసి చిత్రం కోసం ఎదురు చూస్తున్న రుక్మిణి వసంత్‌కు తాజాగా ఒక తెలుగు, ఒక తమిళం చిత్రాల్లో నటించే అవకాశాలు కొట్టేశారు. తెలుగులో జూనియర్ ఎన్టీఆర్ 31వ చిత్రంలో ఈ అమ్మడు నటించనున్నారు. ఇకపోతే తమిళంలో విక్రమ్‌తో జత కట్టే అవకాశాన్ని చేజిక్కించుకున్నారు.

ఇటీవల వీరధీరశూరన్ చిత్రంతో హిట్‌ను అందుకున్న విక్రమ్ తాజాగా తన 64వ చిత్రానికి సిద్ధం అవుతున్నారు. దీనికి 96, మెయ్యళగన్ చిత్రాల ఫేమ్ ప్రేమ్‌కుమార్ కథ, దర్శకత్వం బాధ్యతలను నిర్వహిస్తున్నారు. ఈ చిత్రాన్ని వేల్స్ ఫిలిం ఇంటర్నేషనల్ పతాకంపై ఐసరి గణేశ్ నిర్మిస్తున్నారు. ఇందులో కథానాయకిగా నటి రుక్మిణి వసంత్‌ను ఎంపిక చేసినట్లు తాజా సమాచారం. త్వరలోనే సెట్స్ పైకి వెళ్లనున్న ఈ చిత్రంలో నటించే ఇతర నటీనటులు, సాంకేతిక వర్గం ఎంపిక ప్రస్తుతం జరుగుతోందని, త్వరలోనే పూర్తి వివరాలను అధికారికంగా ప్రకటించనున్నట్లు యూనిట్ వర్గాలు పేర్కొన్నాయి.

# రవితేజ థియేటర్ ప్రారంభం..







మాస్‌మహారాజా రవితేజ థియేటర్ బిజినెస్‌లోకి ఎంట్రీ ఇచ్చేశారు. ఏషియన్ సినిమాస్ వారి భాగస్వామ్యంతో హైదరాబాద్‌లో లగ్జరీ మల్టీప్లెక్స్‌ను ఆయన నిర్మించారు. ఇప్పటికే మహేశ్ బాబు, అల్లు అర్జున్, విజయ్ దేవర కొండ ఈ వ్యాపారంలో రాణిస్తున్నారు. తాజాగా రవితేజ్ కూడా ఆరు స్క్రీన్లతో వనస్థలిపురంలో మల్టీప్లెక్స్‌ను ఏర్పాటు చేశారు. జులై 31న ప్రారంభోత్సవం జరగనుంది. ART (ఏషియన్ రవితేజ) మల్టీప్లెక్స్‌లో తొలి సినిమా 'కింగ్డమ్' ప్రదర్శించనున్నారు. ఇప్పటికే అందుకు కావాల్సిన ఏర్పాట్లు కూడా పూర్తిచేశారు. అందుకు సంబంధించిన ఫోటోలు సోషల్‌మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఈస్ట్ హైదరాబాద్ ఏరియాలో అత్యంత లగ్జరీ థియేటర్‌గా ART నిలవనుంది. సుమారు 60 అడుగుల వెడల్పుతో భారీ స్క్రీన్.. ఆపై డాల్బీ అట్మాస్ సౌండ్ సిస్టమ్‌తో పాటు సినిమా ప్రేమికులకు కొత్త అనుభూతిని అందించే విధంగా అద్భుతమైన సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్ అందించేందుకు ఏర్పాట్లు పూర్తి అయ్యాయి. ఇప్పటికే టెస్టింగ్ ప్రక్రియ కూడా పూర్తి అయింది. రవితేజ థియేటర్‌లో 'కింగ్డమ్' తొలి సినిమా కావడంతో విజయ్ దేవరకొండ అభిమానులు ఫుల్ జోష్‌లో ఉన్నారు. ఈ క్రమంలో వారిద్దరికీ కూడా శుభాకాంక్షలు చెబుతూ భారీ విజయం సాధించాలని కోరుకుంటున్నారు. గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో తెరకెక్కిన కింగ్డమ్‌లో భాగ్య శ్రీ బోర్సే కథానాయిక. సూర్యదేవర నాగవంశీ, సాయిసౌజన్య సంయుక్తంగా నిర్మించారు. ఈ నెల 31న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది.

# నీ పని అయిపోయినట్టే..

తృప్తి డిమ్రి.. ఈ భామ సోషల్ మీడియాలో ఫొటో పెట్టిందంటే చాలు.. నెటిజన్లకు నిద్రపట్టడం కష్టమే. నెట్టింట ఎప్పుడూ ఏదో ఒక హాట్ లుక్‌తో సందడి చేసే తృప్తి డిమ్రి యానిమల్‌లో అందాలు ఆరబోసి అతి తక్కువ కాలంలోనే బాలీవుడ్‌లో వన్ ఆఫ్ ది బిజీయెస్ట్ హీరోయిన్‌గా మారిపోయింది. ఈ బ్యూటీ సందీప్ రెడ్డి వంగా డైరెక్షన్‌లో ప్రభాస్ నటిస్తోన్న స్పిరిట్‌లో నటించే ఛాన్స్ కొట్టేసి మరోసారి వార్తల్లో నిలిచింది.

అయితే తృప్తి డిమ్రి ఇండస్ట్రీలో అవుట్ సైడర్స్ గురించి చేసిన బోల్డ్ కామెంట్స్ ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతున్నాయి. ఓ చిట్‌చాట్‌లో తృప్తి డిమ్రి మాట్లాడుతూ.. అవుట్‌సైడర్స్ కు ఇండస్ట్రీలో మళ్లీ మళ్లీ అవకాశాలు రావన్నది. ఈ రోజు మనకు ఈ సినిమా ఉంటుంది.. రేపు మనందరికీ మరో సినిమా ఉంటుంది. కానీ దాని తర్వాత నెక్స్ట్ సినిమా కోసం మాత్రం చాలా కష్టపడాలి. ఎందుకంటే నీ సినిమాలతో మొదటి రెండు సార్లు తప్పు చేస్తే నీ పని అయిపోయినట్టే. అదే రియాలిటీ. అందువల్లే కథ పట్ల, మీ పాత్రల పట్ల పూర్తి స్థాయిలో నమ్మకం ఉండాలంటూ చెప్పుకొచ్చింది. ఇప్పడీ కామెంట్స్ నెట్టింట వైరల్ అవుతున్నాయి. తృప్తి డిమ్రి ఖాతాలో ధడక్ 2తోపాటు మరో సినిమా ఉంది. పలు సినిమాలు చర్చల దశలో ఉన్నట్టు బీటౌన్ సర్కిల్ ఇన్‌సైడ్ టాక్.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY KANDI RAMACHANDRA REDDY, printed at SRI MATHA PRINTERS, H.NO.1-1-562/1, GANDHI NAGAR, HYDERABAD. Telangana- 500020,
PUBLISHED AT 43/A, MLA Colony, Road No. 12, Banjara Hills, Hyderabad. Telangana- 500034. RNI NO : APTEL/2003/09316. PH NO : 7436939999, Email : mahaapatrika@gmail.com